teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 417 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 29 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

### రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ విద్యార్థుల నిరసనలు

మెదక్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం పరిధిలోని శాలిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా కొత్తగా ఉపాధ్యాయులను నియమించండంటూ విద్యార్థులు రోడ్డెక్కి

మిగతా 2 లో




# "కాంగ్రెస్ జోరు".. కారు బేజారు

## కాంగ్రెస్ గూటికి "కారు" వలసలు

### కారుకు గుడ్ బై చెప్పుతుండడంతో కంగుతింటున్న గులాబీ పార్టీ

### ఈ మధ్య కాలంలో వరుసగా నలుగురు ఎమ్మెల్యేల జంప్

### అయోమయంలో గులాబీ బాస్..



తెలంగాణలో కారు పార్టీ క్రమ క్రమంగా ఖాళీ అవుతోంది. ఎప్పుడు ఏ ఎమ్మెల్యే గులాబీ కండువా తీసేసి కాంగ్రెస్ కండువా కప్పుకుంటారో తెలియని పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల ముందు మొదలైన చేరికలు పార్లమెంట్ ఎన్నికల అనంతరం మరింత జోరందుకున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్‌లోకి వచ్చేయగా తాజాగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు.

తెలంగాణ బ్యూరో, 28 (తీన్మార్ న్యూస్):అసెంబ్లీ ఎన్నికల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యి పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకుందామనుకున్న బీఆర్ఎస్‌కు అడుగడుగునా ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేకపోవడం లోక్‌సభ ఎన్నికల ముందు సిట్టింగ్ ఎంపీలే జంప్ అవ్వడం, టికెట్ దక్కించుకున్న తర్వాత ఊహించని రీతిలో ఝలక్ ఇచ్చేసి కాంగ్రెస్‌లో

మిగతా 2 లో



### అధికార పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యేలపై కెసిఆర్

## సంచలన వాఖ్యలు

### పార్టీయే నాయకులను తయారు చేస్తది

### పార్టీని వీడి దొంగల మాదిరి కలిసేవారి గురించి బాధలేదు

పార్టీ గుర్తుపై గెలిచి అధికార పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోతేపోనీయి అని పేర్కొన్నారు. పార్టీని వీడి దొంగల మాదిరి కలిసేవారి గురించి బాధలేదని తెలిపారు. తెలంగాణ సాధించిన మనకు ఇదో లెక్క అని కొట్టిపారేశారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.

సిద్ధిపేట, జూన్ 28 (తీన్మార్ న్యూస్): పార్టీయే నాయకులను తయారు చేస్తది తప్ప నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరు అని పేర్కొన్నారు. నాడైనా నేడయినా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే మెరికల్లాంటి యువ నాయకులను పార్టీ సృష్టిస్తది అని కేసీఆర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ

మిగతా 2 లో

## పార్టీ బీఫామ్ తో పోటీ చేసిన వాళ్లకే మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

న్యూ ఢిల్లీ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద పోటీ చేసిన వాళ్లకే మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ ఉంటుందన్నారు. కొత్త పీసీసీ చీఫ్ నియామకం, సామాజిక సమీకరణాలు దృష్టిలో ఉంచుకుని హైకమాండ్ డిసైడ్ చేయనుందని వెల్లడించారు. పీసీసీ చీఫ్, క్యాబినెట్ విస్తరణ నిర్ణయాలు ఒకే సారి ఫైనల్ అవుతాయన్నారు సీఎం రేవంత్. ఢిల్లీలో ఆయన మీడియాతో

మిగతా 2 లో



వేములవాడ ఆలయ గోశాల అధునీకరణకు

## దేవాదాయ శాఖ నిర్ణయం

### 1కోటి 11లక్షల రూ ప్రపోజల్‌కు అనుమతి



.. వివరాలు 2లో

## బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు వారం రోజుల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. జులై 5వ తేదీ వరకు డెడ్‌లైన్‌విధించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జులై 21న

మిగతా 2 లో





## రుణమాఫీ పై 4రోజుల్లో మార్గదర్శకాలు

### పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదు

### నిధులపై దృష్టి పెడతామన్న సీఎం రేవంత్ రెడ్డి

రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రుణమాఫీ పై మరో నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనుంది. పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలిపింది. రేషన్ కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసమే అని తెలిపింది.

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్):కేంద్ర బడ్జెట్ పెట్టిన రెండు రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి పెడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం నెలకు రూ. 350 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. మరోవైపు

మిగతా 2 లో

## డాక్టర్ పోస్టుల భర్తీపై దృష్టి సారించిన సర్కార్

### 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

### జులై 2 నుంచి జులై 11 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టుల భర్తీకి శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టుల భర్తీ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరగనుంది. జులై 2వ తేదీ నుంచి జులై 11వ తేదీ

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటన నేటికి వాయిదా



.. వివరాలు 2లో

## తీహార్ జైలులో కవితతో మాజీ మంత్రి హరీష్‌రావు ములాఖాత్

### ధైర్యంగా ఉండమని కవితకు సూచించిన హరీష్ రావు



న్యూఢిల్లీ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తీహార్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ఉదయం ములాఖాత్ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండమని కవితకు సూచించారు. ఇటీవలే మాజీ మంత్రులు సత్యవతి

మిగతా 2 లో



## కమలాపురంలో బిల్ట్ కంపెనీకి మంచి రోజులు రానున్నాయ్

### రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

.. వివరాలు 2లో

## విడుదలైన పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు

సప్లిమెంటరీ పరీక్షల్లో 73శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

బాలుర ఉత్తీర్ణత 71.01 కాగా బాలికల ఉత్తీర్ణత 76.37 శాతం



.. వివరాలు 2లో

# “కాంగ్రెస్ జోరు.. కారు బేజారు”



మొదటి పేజీ తరువాయి

చేరి పోటీ చేయడం గమనార్హం. ఈ షాక్‌ల నుంచి తేరుకోకముందే వరుసగా నలుగురు ఎమ్మెల్యేలు ఈ మధ్య కాలంలోనే బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పేయడంతో కారు పార్టీ కంగుతిన్నది. ఇలా ఒక్కొక్కరుగా కారు దిగుతుండగా తాజాగా చేవెళ్ల నుంచి వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, టి. కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీల సమక్షంలో ఈ చేరిక జరిగింది. కాంగ్రెస్ కండువా కప్పిన రేవంత్.. యాదయ్యను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు.. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీతోనే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఎంపీపీ, జడ్పీటీసీగా పనిచేసిన ఆయన తొలిసారి 2009 ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్ స్థానమైన చేవెళ్ల నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. టీడీపీ తరపున పోటీచేసిన కోరాని సాయన్న రత్నం గెలిచి ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. 2014 ఎన్నికల్లో పార్టీ మారిన ఇదే ప్రత్యర్థిపైనే.. యాదయ్య పోటీచేసి 781 ఓట్ల మెజార్టీతో తొలిసారి గెలుపొందారు. టీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో కొద్దిరోజుల్లోనే గులాబీ కండువా కప్పేసుకున్నారు. ఇక 2018 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరపున పోటీచేసి 33,552 మెజార్టీతో గెలిచారు. 2023 ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థి పామేని భీమ్ భరత్ కాంగ్రెస్ నుంచి పోటీచేయగా సాయన్న బీజేపీ నుంచి పోటీచేశారు. అయినా సరే ఈ ఇదర్నీ ఓడించి అతి తక్కువ 268 ఓట్ల మెజార్టీతో గట్టెక్కారు. దీంతో వరుసగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు యాదయ్య. ఈయన రాకతో కాంగ్రెస్ శ్రేణులు, నేతలు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ చేరికపై ఈయన ప్రత్యర్థి భీమ్ భరత్ మాత్రం ఇంతవరకూ ఎక్కడా స్పందించలేదు.

## బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి



మొదటి పేజీ తరువాయి

బోనాలు, 22న ఉదయం 9 గంటలకు రంగం, గజాధిరోహణ మహోత్సవం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని మంత్రి చెప్పారు. మహాలక్ష్మి స్కీం అమలులో ఉన్నందున ఈసారి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైదరాబాద్ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని, బోనాల ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఆలయ పరిసరాల్లో స్పెషల్‌లైటింగ్, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాటర్ పాకెట్స్, బాటిల్స్, ఆలయ ప్రాంగణంలో నాలుగు హెల్త్ క్యాంపులు, పీసీఆర్ బృందాలు, అంబులెన్స్,ఫైర్ ఇంజిన్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. మల్టీ లెవల్ పార్కింగ్ కల్పిస్తున్నామని, అంబారీ ఊరేగింపు కోసం వినియోగించే ఏనుగు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపులో 500 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

## పార్టీ బీఫామ్ తో పోటీ చేసిన వాళ్లకే మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్

మొదటి పేజీ తరువాయి

చిట్ చాట్ చేశారు. పీసీసీ చీఫ్ గా తాను రెండు ఎన్నికలు పూర్తి చేశానని జూలై 7తో మూడేళ్లు పూర్తి కానుందని వెల్లడించారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయన్న సీఎం రేవంత్ వాటి ఇంట్రస్ట్ ల్లో ఏమాత్రం తగ్గినా ప్రతి ఏటా వెయ్యి కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల పోస్టింగ్స్ లో తాము రూల్స్ బ్రేక్ చేయాలని అనుకోవడం లేదన్నారు. కేసీఆర్ చేసిన తప్పులు తాము చేయబోయమని స్పష్టం చేశారు. తెలంగాణలో కరెంట్ కోతలు లేవని చెప్పిన సీఎం సర్ ప్లస్ పవర్ కొంటున్నామని వెల్లడించారు. మహిళల ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ గట్టున పడిందని తెలిపారు.

## వేములవాడ ఆలయ గోశాల అధునీకరణకు దేవాదాయ శాఖ నిర్ణయం



సిరిసిల్ల, జూన్ 28 (తీన్మార్ న్యూస్): వేములవాడ రాజన్న ఆలయంలోని గోశాల అధునీకరణకు రాష్ట్ర దేవాదాయ శాఖ కోటి పదకొండ లక్షల రూపాయల నిధుల ప్రపోజల్ కు అనుమతిచ్చింది. దక్షిణ కాశీగా పిలవబడుతున్న వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీవల గోశాల, కోడెల పరిస్థితి దయనీయంగా ఉండటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఐదు రోజుల క్రితం గోశాలను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ సందర్శించారు. వెంటనే గోశాల ఆధునీకరణకి ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించగా 2 రోజుల్లోనే దేవాదాయ శాఖ నుండి అనుమతి లభించింది. అనుమతి కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి, ఆలయ అధికారుల కృతజ్ఞతలు తెలిపారు. కొత్త షెడ్స్ కోసం రూ.50 లక్షలు, గోశాలలో సీసీ రోడ్ల కోసం రూ.43 లక్షలు, డ్రైనేజీ కోసం రూ.18 లక్షల నిధులకు అనుమతి లభించింది.

## రుణమాఫీ పై 4రోజుల్లో విడుదలకానున్న మార్గదర్శకాలు

మొదటి పేజీ తరువాయి

రైతుబంధు దుర్వినియోగం పై రాష్ట్ర కేబినెట్ కు నోట్ అందజేసింది వ్యవసాయ శాఖ. గత ప్రభుత్వ హయాంలో 12 విడతల్లో కలిపి 26వేల 5వందల కోట్లు ప్రజా ధనం దుబారా అయినట్లు గుర్తించింది. హైవేలు, వెంచర్లు, బీడు భూములకు కూడా.. గత ఆరేండ్లలో 18 వేల కోట్ల రూపాయలు చెల్లించారని తెలిపింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతి విడతలో.. 2 వేల కోట్ల రుపాయలకు పైగా దుర్వినియోగం అయినట్లు గుర్తించింది కాంగ్రెస్ సర్కార్. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చర్యలు చేపట్టింది.

## డాక్టర్ పోస్టుల భర్తీపై దృష్టి సారించిన సర్కార్

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. డీపీహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ డీఎంఈ విభాగంలో 431 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో మల్టీ జోన్ -1లో 270, మల్టీజోన్-2లో 161 పోస్టులు ఉన్నాయి. ఐపీఎం విభాగంలో 4 పోస్టులు ఉండగా, మల్టీజోన్-1లో 1, మల్టీజోన్-2లో 3 పోస్టులు ఉన్నాయి.

**విద్యపైనా దృష్టి**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 11062 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 20వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసింది. మొత్తం 279966 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలను కూడా రన్ చేయనున్నట్టు సీఎం రేవంత్ గతంలోనే ప్రకటించారు. విద్యారంగంలో సమూలమార్పులు తెచ్చేందుకు విద్యాకమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. విద్యపై ప్రధానంగా ఫోకస్ చేసిన విషయం తెలిసిందే.

## తీహార్ జైలులో కవితతో మాజీ మంత్రి హరీష్ రావు ములాఖాత్

మొదటి పేజీ తరువాయి

రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్ కవితతో ములాఖత్ అయిన విషయం విదితమే. ఢిల్లీ మద్యం విధానం కేసులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించిన సంగతి తెలిసిందే. జూలై 5 వరకు ఆమె కస్టడీని పొడిగిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అధికారులు జూన్ 21వ తేదీన ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసును జూలై 3వ తేదీన రౌస్ ఎవెన్యూ కోర్టు మరోమారు విచారణ జరుపనున్నది. కాగా, కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## అధికార పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యేలపై కెసిఆర్ సంచలన వాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

క్షేత్రంలో శుక్రవారం కూడా కేసీఆర్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. రోజురోజుకూ కేసీఆర్‌ను కలిసేందుకు పెరుగుతున్న ప్రజలతో ఎర్రవల్లి ప్రాంతం సందడి నెలకొంది. పార్టీ కార్యకర్తలు, నాయకులు, సాధారణ ప్రజలతో కలిసిన కేసీఆర్ అంతకుముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై చర్చించారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హన్మంత్ షిండే తదితరులతో కేసీఆర్ మాట్లాడారు. పార్టీని వీడుతున్న ఎమ్మెల్యేల విషయమై ఈ సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దాం అని చెప్పారు. ఇంకా నెరవేరని ప్రజా ఆకాంక్షలను భవిష్యత్తులో నెరవేర్చే సత్తా, డెప్త్ మనకే ఉన్నది’ అని స్పష్టం చేశారు. సమైక్యవాదులతో కలబడి నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఒక లెక్కనే కాదు. పార్టీ నుంచి పోయి దొంగల్ల కలుస్తున్న నాయకుల గురించి ఏమాత్రం ఆలోచించవద్దు అని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకరు పోతే పది మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటాం అని పునరుద్ఘాటించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో చేరుకోవాల్సిన మైలురాళ్లు ఇంకా చాలా మిగిలి ఉన్నాయి. ప్రజల ఆకాంక్షలు, కలలను నెరవేర్చగలిగే అవగాహన మనకు మాత్రమే ఉంది. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యల లోతును పట్టుకోగలిగి పరిష్కరించగలిగే సత్తా ఉద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది అని కేసీఆర్ వివరించారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి నాయకులతో కూడా కేసీఆర్ సమావేశమై భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రెట్టించిన ఉత్సాహంతో భవిష్యత్తులో ఇంకా బాగా ప్రజలకోసం పనిచేయాల్సి ఉంది. కొన్ని సార్లు ప్రజాస్వామ్యంలో అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తా పడుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది. అంతమాత్రాన నిరుత్సాహపడొద్దు. అధికారం ఉంటేనే పనిచేస్తామంటే పద్ధతి కాదు. మనం ఏ హోదాలో ఉన్నా కానీ ప్రజలకోసం పని చేయాల్సిందే అని స్పష్టం చేశారు.

## పలువురికి ఆన్‌లైన్ పొరపాట్లతో కరెంట్ బిల్లులు

### అద్దె ఇల్లు మారినా జీరో బిల్లు వస్తలే


### ఎడిట్ ఆప్షన్ ఇస్తేనే సమస్యకు పరిష్కారం



తెలంగాణ బ్యూరో, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహజ్యోతి స్కీమ్ (జీరో కరెంట్ బిల్) కొంత మంది అర్హులకు అందడం లేదు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేటప్పుడు జరిగిన పొరపాట్లతో కొందరు ఈ స్కీమ్‌కు దూరమవగా, మరికొందరు ఇతర కారణాలతో ఇబ్బంది పడ్తున్నారు. ముఖ్యంగా అద్దె ఇండ్లలో ఉండే పేదలకు ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మారినప్పుడు ఈ స్కీమ్‌ను పొందడం సమస్యగా మారింది. ప్రజాపాలన దరఖాస్తులో ఏ మీటర్ నంబర్ అయితే రాశారో, అదే నంబర్‌కు జీరో బిల్ వర్తిస్తుందని, మీటర్ నంబర్‌ను మార్చుకునే ఆప్షన్ లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో అద్దె ఇల్లు మారిన లబ్ధిదారుకు స్కీమ్ అందడం లేదు. పాత ఇంటి మీటర్‌కే గృహజ్యోతి వర్తిస్తుండడంతో ఇంటి ఓనర్ లబ్ధి పొందుతున్నారు. ఇక ప్రజాపాలన దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాట్ల వల్ల మరికొంత మంది పథకానికి దూరమయ్యారు. ప్రజలు మ్యానువల్‌గా ఇచ్చిన దరఖాస్తులను, ప్రభుత్వం ప్రజాపాలన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయించింది. ఇలా అప్‌లోడ్ చేసే సమయంలో మీటర్ నంబర్లను తప్పుగా వేయడం లేదా స్కీమ్‌కు అసలు దరఖాస్తు చేసుకోలేదన్నట్టుగా (నాట్ అప్లైడ్) నమోదు చేయడంతో అర్హులకు స్కీమ్ అందడం లేదు.

## వాట్సాప్‌లోకి (AI) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

### వాట్సా యాప్ ఉన్న వారికి ఏఐ ఫీచర్ కనెక్ట్ కు అవకాశం




తెలంగాణ బ్యూరో, జూన్ 28 (తీన్మార్ న్యూస్): వాట్సాప్ లోకి (%ూ×%) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసింది. వాట్సా యాప్ ఉన్న వారికి ఏఐ ఫీచర్ కనెక్ట్ అవ్వండి అనే మెసేజ్ వస్తుంది. వాట్సాప్ ఓపెన్ చేయగానే రైట్ సైడ్ కింద రెయిన్ బో కలర్ లో ఏఐ సింబల్ కనిపిస్తుంది. రెండు నెలలుగా వాట్సాప్ ఏఐ ఫీచర్ వస్తుంది అని కంపెనీ ప్రకటించింది. 2024 జూన్ 27వ తేదీ నుంచి వాట్సాప్ ఉన్న వారికి ఈ ఫీచర్ కనిపిస్తుంది. ఇప్పటికే చాలా మంది వాట్సాప్ %ూ×% ఫీచర్ కనెక్ట్ అవుతున్నారు. ఎలా వర్క్ చేస్తుంది అనేది టెస్ట్ చేస్తుంది. గుడ్ మార్నింగ్ అంటే.. డీటెయిల్డ్ మేసేజ్ పెడుతుంది ఏఐ. గుడ్ మార్నింగ్ రిప్లయ్ కు డేట్, మంత్, ఇయర్ ను చూపిస్తుంది. కొన్ని అంశాల్లో తప్పుడ చూపిస్తుందని నెటిజన్లు అంటున్నారు. తెలంగాణ సీఎం ఎవరు అని తెలుగులో ప్రశ్నిస్తే కేసీఆర్ పేరు చెబుతోంది వాట్సాప్ ఏఐ అదే ఇంగ్లీష్ లో హూ ఈజ్ తెలంగాణ చీఫ్ మినిస్టర్ అని ఇంగ్లీష్ లో ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి పేరు చెబుతోంది. ఇంగ్లీష్ వరకు బాగానే ఉన్నా తెలుగు భాషలో ప్రశ్నిస్తే తప్పులు వస్తున్నాయని కొంత మంది నెటిజన్లు స్క్రీన్ షాట్స్ పెడుతున్నారు. రాబోయే రోజుల్లో బెటర్ గా ఉండొచ్చే ఏమో చూడాలి. వాట్సాప్ అంటేనే ఏది నిజం ఏది అబద్ధం అని క్రాస్ చెక్ చేసుకోవాల్సిన పరిస్థితి. దీంతో వాట్సాప్ ఏఐ ఎంత వరకు నిజాలు చెబుతుంది అనేది చూడాలి.

## సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటన నేటికి వాయిదా

హన్మకొండ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటన శనివారానికి వాయిదా పడింది. శుక్రవారం వివిధ అభివృద్ధి పనుల పరిశీలన, సమీక్ష నిర్వహించాల్సి ఉండగా ఆ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. టూర్ షెడ్యూల్ కూడా ఖరారు కాగా, చివరి నిమిషంలో వాయిదా పడింది. తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పరిశీలన, హనుమకొండ కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం, జీడబ్ల్యూఎంసీ పరిధిలోని అభివృద్ధి పనులు, సమస్యలపై సమీక్ష నిర్వహించాల్సి ఉంది. ఈ కార్యక్రమాలన్నీ ఈ నెల 29కి వాయిదా పడ్డాయి.

**పార్కులో కలెక్టర్, సీపీ ఏర్పాట్ల పరిశీలన**

గీసుగొండ : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో గురువారం సాయంత్రం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి, సీపీ అంబర్ కిశోర్‌ఝా, సీఎం వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్‌తో పాటు ఫొటో ఎగ్జిబిషన్ గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో దత్తు, టీఎస్‌ఐఐసీ జోనల్ మేనేజర్ సంతోష్‌కుమార్, డీసీపీ రవీందర్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

మొదటి పేజీ తరువాయి

నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయులను నియమించే వరకు రోడ్డుపైనే తమ నిరసన కొనసాగుతుందని విద్యార్థులు తేల్చిచెప్పారు. శాలిపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఇద్దరు మాత్రమే స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని తమకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా కొనసాగేటట్టు చూడాలని వారి తల్లిదండ్రులు కోరారు. గవలపల్లి - రామాయంపేట రోడ్డుపై విద్యార్థులు బైఠాయించారు. టీచర్లు కావాలని ప్లకార్డులు ప్రదర్శించి నిరసనలు తెలిపారు.

## విడుదలైన పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. మధ్యాహ్నం 3 గంటలకు విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను https://bse.telangana.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి చెక్ చేసుకోవచ్చు. సప్లిమెంటరీ పరీక్షల్లో 73శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లుగా అధికారులు వెల్లడించారు. బాలుర ఉత్తీర్ణత 71.01 శాతం కాగా బాలికల ఉత్తీర్ణత 76.37 శాతంగా ఉంది. కాగా, ఈ నెల 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరగ్గా, 51,237 మంది హాజరయ్యారు.

## కమలాపురంలో బిల్ట్ కంపెనీకి మంచి రోజులు రానున్నాయ్

ములుగు, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో గత పదేండ్ల క్రితం మూతపడిన బిల్ట్ కంపెనీకి త్వరలోనే మంచి రోజులు రానున్నాయని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మూత పడిన బిల్ట్ ఫ్యాక్టరీని మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ తదితరులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని అన్నారు. బిల్ట్ ఫ్యాక్టరీలోని పాత యంత్రాలు, పాత సామాను తొలగింపు, సంబంధిత విషయాలను ఫిన్ క్వెస్ట్ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పాత మిషనరీ తొలగింపు విషయంలో జాప్యం చేయకుండా చూడాలని ఫిన్ క్వెస్ట్ సంస్థ, రాధా స్టీల్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీలున్నంత త్వరలో బిల్ట్ ఫ్యాక్టరీని రీ ఓపెనింగ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఈసారి బడ్జెట్ స్పీడ్ పట్టాలపైనే

మౌలిక సదుపాయాల రంగంపై బడ్జెట్‌లో కేటాయింపులు అంత ఎక్కువ కాకుండా నెమ్మదించాలని ఒత్తిడి ఉన్నప్పటికీ రైల్వే రంగం పై మాత్రం వచ్చే బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. కనీసం ఎలా లేదనుకున్నా ఆర్థికంగా ప్రభుత్వం చేయూత ఇవ్వక తప్పదు. దేశ జిడిపిలో 3.4% ప్రాతినిధ్యం వహిస్తున్న మౌలిక సదుపాయాల రంగానికి 202425 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్‌లో రూ. 11.11 లక్షల కేటాయింపులు జరిగాయి. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌లో కేటాయింపులు మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన స్థాయితో సమానంగా ఉ ండవచ్చు. ఆ కేటాయింపులు 2.6 ట్రిలియన్ కోట్ల రూపాయల వరకు ఉండవచ్చునని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఒక అధికారి అంచనా ప్రకారం తెలుస్తోంది.

గత ఫిబ్రవరిలో 202425 మధ్యంతర బడ్జెట్ సమర్పించినప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించినట్టు ప్రకటించారు. రైల్వేస్‌కు అదనపు బడ్జెట్ వనరులు రూ. 10,000 కోట్లు కాకుండా గ్రాస్ బడ్జెట్ సపోర్టు (జిబిఎస్)గా రూ. 2,52,200 కోట్లు నిధులు కల్పించారు. 202223 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.37 లక్షల కోట్ల స్థూల బడ్జెట్ మద్దతు ఉండగా, అంతకు ముందటి సంవత్సరం అనుసరించిన బడ్జెట్ ట్రెండే కొనసాగింది. ఈ కేటాయింపు 201314 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం కంటే తొమ్మిది రెట్లు ఎక్కువని సీతారామన్ ప్రకటించారు. ఇప్పుడు ఫిబ్రవరి నాటి మధ్యంతర బడ్జెట్‌లో కొన్ని రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. రైల్వే కారిడార్లు, పిఎం గతిశక్తి పథకం కింద మూడు ప్రధార రైల్వే కారిడార్లు గుర్తించారు. ఇవన్నీ లాజిస్టిక్ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, ఖర్చులను తగ్గించడం తదితర లక్షాలతో కూడుకున్నాయి.

కారిడార్లలో ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్లు, పోర్టు కనెక్టివిటీ కారిడార్లు, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లు, రైల్వే అప్‌గ్రేడ్లు ఉన్నాయి. రైల్వే వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో 40 వేల సాధారణ రైలు బోగీలను వందేభారత్ ప్రమాణాలతో మార్పు చేయనున్నారు. రాబోయే 25 సంవత్సరాలలో లక్ష కిలో మీటర్ల ట్రాక్‌ను వేయాల్సిన అవసరం ఉందని అంచనా. మరిన్ని సరకుల తరలింపు రోడ్ల నుండి రైల్వేలకు మారే అవకాశం కనిపిస్తోంది. 15 సంవత్సరాలలో 7000 నుంచి 8000 కొత్త రైలు సెట్‌లను కొనుగోలు చేయడానికి రూ. లక్ష కోట్ల ప్రణాళికను ప్రతిపాదించారు. ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ సమర్పిస్తారు కాబట్టి ఈ మేరకు మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక ప్రోత్సాహం కొనసాగిస్తారన్న ఆశలు కనిపిస్తున్నాయి. మధ్యంతర బడ్జెట్‌లో రోడ్లు, జాతీయ రహదార్ల నిర్మాణానికి రూ. 2.78 ట్రిలియన్ కోట్లు కేటాయించారు. ఈ నిధులు వ్యయం దాదాపు పూర్తి కావస్తోంది. తరువాత భారీ కేటాయింపులు రైల్వేకు అవసరమవుతాయి. రైల్వేలపై ఖర్చు చేయడంలో మాంద్యం పనికి రాదు. ఎందుకంటే రవాణా ఖర్చును జిడిపి శాతం ప్రకారం తగ్గించాలన్న లక్షం నెరవేర్చక తప్పదు. రైల్వే మౌలిక సదుపాయాలకు సంబంధించి వ్యాగన్లు, కోచ్‌లు, సిగ్నలింగ్, కొత్త లైన్లు, గేజ్ మార్పిడి, హైస్పీడ్ రైళు ఈ విధంగా ప్రతి విభాగానికి భారీగా పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదం, కవచ్ ఆటోమేటిక్ రైలు భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్యాసింజర్ల భద్రత, సౌకర్యాలకే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటోంది. మూలధన వ్యయం (కాపెక్స్) మాటల్లో చెప్పాలంటే జిబిఎస్ (గ్రాస్‌బడ్జెటరీ సపోర్టు) వాటా గత కొన్నేళ్లుగా పెరుగుతోంది. అదే సమయంలో అదనపు బడ్జెట్ వనరులు (ఇబిఆర్)బాగా తగ్గాయి. ఈ మేరకు ఐఆర్‌ఎఫ్‌సి, ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్సింగ్, ఎఫ్‌డిఐ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్స్ ఇవన్నీ ఇబిఆర్‌లో సమన్వయం కావలసి ఉంటుంది.

ఇబిఆర్ దిశగా కేటాయింపులు చేయడమంటే పెట్టుబడులు పెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ మద్దతుతో ఎక్కువ నిధులు వ్యయం చేయడానికి వీలవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్‌గా నిధుల ఖర్చును పర్యవేక్షించ గలుగుతుంది. ఈ నేపథ్యంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు స్థాయిలో రూ. 2.11 ట్రిలియన్ కోట్లు డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి సమకూర్చడానికి సిద్ధమవుతోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అత్యంత నైపుణ్యంగా వ్యయం చేయవలసి వస్తుంది. భారీ వినియోగానికి, ఉన్నతమైన పెట్టుబడి ప్రణాళికలకు మధ్య సమతూకం పాటించక తప్పదు. పూర్తి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కొంత వరకు ప్రైవేట్‌పరంగా వినియోగించడానికి మళ్లిస్తారన్న భయాందోళనలు మొదట్లో తలెత్తాయి. ఫలితంగా రోడ్లు, రైల్వేలు వంటి రంగాలకు నిధుల వ్యయంలో కోత కనిపించేది. కానీ ఇప్పుడు ఆయా రంగాలకు నిధుల కేటాయింపునకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విద్యార్ధులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



ఏటునాగారం, జూన్ 28 (తీన్మార్ న్యూస్): విద్యార్దులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రాలతో కలిసి ఏటూరు నాగారం ఆకులవారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి , విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్దులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఆహారం సరిగా ఉంటే విద్యార్దులు చదువు పై దృష్టి పెడతారని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్దులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్దులకు సూచించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పౌష్టిక ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏటి డబ్ల్యూ ఓ దేశిర, ఇతర అధికారులు పాలోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే పదేళ్లలో విద్యావ్యవస్థ మరుగున

**– విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**– మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీతోనే పదేళ్లలో విద్యావ్యవస్థ మరుగునపడిందని, విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల లో జరిగిన ఇంపాక్ట్ ఆఫ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఆన్ తెలంగాణ ఎకనామి సెమినార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని " సావనీర్ " ను ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ లో విద్యకు సరియైన న్యాయం జరుగలేదని, పూర్తిగా విద్యావ్యవస్థ ను మరుగున పడేశారని ఆరోపించారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం19 వేల కోట్ల పెట్టుబడులు తెస్తే, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి మరియు ఇండస్ట్రీ మినిస్టర్ 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు అధికంగావస్తున్నారని, విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసినప్పటికీ ఆ డిగ్రీ వల్ల సరియైన ఉపాధి అవకాశాలు లభించడం లేదని చెప్పారు. ప్రపంచానికి సరిపోయే నైపుణ్యాలు మీలో ఉన్నాయని, మీరు ఏ లక్ష్యాలను సాధించాలని అనుకుంటున్నారో ఆ లక్ష్యాలకు అనుగుణంగా మీ నైపుణ్యం అభివృద్ధి చెందకపోగా, నిర్లక్ష్యం చేయబడిందని, కోలుకోలేని విధంగా గత పది సంవత్సరాలుగా మన భావి పౌరుల భవిష్యత్తు సైతం వెనక పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నైపుణ్యాలను మేము అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు 80 ఆపైన ట్రేడ్ ల్లో శిక్షణ ఇవ్వగలవని అందుకే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా గత 10 సంవత్సరాల తర్వాత వేల సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి వారి జీవితాలలో ఆనందాన్ని నింపిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనా విధానం చాలా గొప్పగా ఉందని, అందుకు అనుగుణంగానే విద్యా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాం పంపిణీ చేసి విద్యావ్యవస్థ లో నిజమైన లక్ష్యం చేరామని గర్వంగా చెప్పగలమని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశంలోనే రెండవ విశ్వవిద్యాలయం పాలమూరు విశ్వవిద్యాలయానికి 100 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకున్నామని కోరారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్ కాలేజ్, లా కళాశాల భవనాలు నిర్మాణాలు చేపట్టి బెంగుళూరు మాదిరిగా పాలమూరు విశ్వవిద్యాలయాన్ని విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ పటంలో పాలమూరు జిల్లా ను చూడాలన్నదే తన ఆశయం అని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే సెమినార్ లకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రో.బి.సుధాకర్ రెడ్డి, డైరెక్టర్, ఐసిఎస్ఎస్ఆర్, డా.మధుసూధన్ రెడ్డి, రిజిస్ట్రార్ పాలమూరు యూనివర్సిటీ, డా. విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల, నాగలక్ష్మి కన్వీనర్, సుధాకర్ రెడ్డి హెచ్ఓడి, డాక్టర్ ఉషా లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## సూరేపల్లి కి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**– ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రం నుంచి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి బస్ స్టేషన్ కంట్రోలర్ లింగయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రం నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. గత రెండు నెలల నుంచి సూరేపల్లి గ్రామానికి బస్సు రావడం లేదని, ఈనెల నుంచి పాఠశాలలు, కళాశాలలు తెరవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ ఆటోలలో ఇతర వాహనాల ద్వారా విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ లకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. వారు స్పందించి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు చిరంజీవి తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన వెంకట నరసింహారెడ్డి, మురళి, ప్రభాకర్, నవీన్, మహేందర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**– ప్రయివేటు పాఠశాలల ఫీజులను నియంత్రణ చేయాలి**

**– ఎర్ర నరేష్ డిమాండ్**





రామన్నపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎన్ఎస్యూ మండల నాయకులు స్వేరో సర్కిల్ వాలంటరీ ఎర్ర నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రయివేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేయాలని, దాని కోసం చట్టం తేవాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయిననందున విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉండాలని, మధ్యాహ్నం బోజన పథకం సరిగ్గా అమలు చేయాలని, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, తాగు నీరు, మూత్ర శాలలు, ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, ఎర్ర శివ, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ లో చైన్ స్నాచింగ్



**– పెసర చేనులో ఉన్న మహిళ నుంచి దొంగిలించిన పుస్తెలతాడు**

గరిడేపల్లి, జూన్ 28(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం సుభాష్ నగర్ లో చైన్ స్నాచింగ్ సంఘటన లో బాధితురాలు అందించిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం, అబ్బిరెడ్డిగూడెం గ్రామ ఆవాస గ్రామమైన సుభాష్ నగర్ లో పెసర చేనులో ఉన్న గాదె రామ నర్సమ్మ అనే వృద్ధ మహిళ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు దొంగిలించారు. చేనులో ఉన్న మహిళను కంకర మిల్లు కు వెళ్లే దారి ఎటు పెద్దమ్మ అంటూ మాయ మాటలతో ట్రాపులోకి దింపి మెడలో ఉన్న సుమారు రూ.90000/- విలువచేసే బంగారు పుస్తెలతాడు లాగుకొని వెళ్తుండగా మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు పశువుల కాపర్లు వచ్చి వెంబడించగా తను వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై పరారైనాడు. గరిడేపల్లి ఎస్సై ఈట సైదులను వివరాలను కోరగా ఫిర్యాది అందినది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిన్నారుడిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరకాల, జూన్ 28 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ రాజీపేటకు చెందిన ఏకు వంశీశివానిల పుత్రుడు చి.నాగ విహన్స్ మొదటి పుట్టినరోజు ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రెండో వార్డు ఇన్చార్జి బొచ్చు జెమిని, నాయకులు ఏకు బొబ్బిలి,గోవింద సురేష్, పసుల శ్రీనివాస్, ఒంటేరు సురేష్, ఒంటేరు కుమార్, దుప్పటి సదయ్య, టీచర్ సురేందర్, ఏకు సర్వేశం (ఆర్టీసీ), తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న మంత్రి సీతక్క



తాడ్వాయి, జూన్ 28 (తీన్మార్ న్యూస్): శుక్రవారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పి.శ్రీజ లతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేంద్రం, పూజరుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, స్థానిక తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎన్నిక

**– అధ్యక్షులు గా మల్లెబోయిన శ్రీకాంత్ ముదిరాజ్**



నకిరేకల్ ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ కట్టంగూర్ మండలం అధ్యక్షుడు గా మల్లెబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ ఎన్నికయారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గండూరి నర్సిహ్మా ముదిరాజ్ చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించిన జిల్లా, రాష్ట్ర కమిటీ లకి ప్రత్యేక కృతజ్ఞతలు హెలియజేశారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

**– సమస్య ఏదైనా నా దృష్టికి తెస్తే పరిష్కారిస్తా**
**– జీవితంలో ఏదైనా లక్ష్యంతో ముందుకు సాగాలి**
**– ఉచితంగా స్టడీ మెటీరియల్స్ అందిస్తా**
**– మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): కళాశాలను రాష్ట్రంలోనే రోల్మాడల్ గా తయారు చేద్దాం యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఇంటర్ విద్య మన భవిష్యత్తుకు పునాది వేసి మన భవిష్యత్తు గమనాన్ని



నిర్ణయించే సమయమని ఈ సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే మీ భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవచ్చు అని, చెడు అలవాట్లకు, చెడు స్నేహితులకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఏదైనా జీవితంలో ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మమేకమై వారి లక్ష్యాలను గురించి విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కళాశాల నుంచి డాక్టర్లుగా, ఇంజనీర్లు గా తయారు చేయడానికి కృషి చేయాలని ఆయన అధ్యాపకులకు సూచించారు. కావాల్సిన మెటీరియల్స్ ను అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. రానున్న ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరూ కలిసి ఈ కళాశాల కు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, పిఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, లెక్చరర్స్ నర్సింహ్మారెడ్డి, నందూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**– జూన్ 30 జూలై 1 సూర్యాపేట జిల్లా కేంద్రంలో**
**– పాలకీడు మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ**





పాలకవీడు, జూన్ 28(తీన్మార్ న్యూస్): కెవిపిఎస్ సూర్యాపేట జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 30 జూలై 1 రోజులపాటు జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. 1998లో అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యసాధన కోసం ఏర్పడిందని గడిచిన 26 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమస్యల పోరాటాలు నిర్వహించి విజయం సాధించింది అన్నారు 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సప్త సాధన కోసం రాష్ట్రంలో సామాజిక ప్రజా సంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్యవేదికను నిర్మించి ఉద్యమం నిర్వహించి సబ్ ప్లాన్ చట్టం సాధించడం జరిగిందన్నారు. అంటరానితనం కుల వివక్షలపై గ్రామాల్లో సర్వే నిర్వహించి 125 రకాల వివక్షతను గుర్తించి రూపుమాపడానికి ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. దళితులు ఉచిత కరెంటు 200 యూనిట్ల వరకు ఇవ్వాలని డిమాండ్ చేసి సాధించటం జరిగిందని, స్మశాన వాటిక నిర్మించాలని పోరాడి సాధించామన్నారు. కులాంతర మతాంతర వివాహ దంపతులకు రక్షణ చట్టం కొరకు పోరాడుతుందన్నారు. ప్రేమ జంటల రక్షణ కొరకు కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రోత్సాహం కింద ప్రతి కుటుంబానికి రెండు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సాధించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి దళిత వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, కెవిపిఎస్ నాయకులు మీసాల మట్టయ్య, రైతు సంఘ నాయకులు వడ్డే సైదయ్య, డివైఎఫ్ఐ నాయకులు మోదాల నరసింహ, అత్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్.జి.చిన్నారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్**



వనపర్తి ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, పెద్దమందడి గ్రామ అధ్యక్షుడు లాయర్ త్రినాథ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి 72 వ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ జి.చిన్నారెడ్డి గోపాల్పేట మండలం, జయన్న తిరుమలాపురం గ్రామంలో పాపిరెడ్డి, దుర్గమ్మ చిన్న కుమారునిగా 1952 జూన్ 28న జన్మించారు. చిన్నారెడ్డి ఉన్నతమైన విద్యను అభ్యసించారు. దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో స్నేహ సంబంధాలు ఉన్నాయని, అలాగే గాంధీ కుటుంబానికి నమ్మదగ్గ వ్యక్తి జి.చిన్నారెడ్డి అని గుర్తు చేశారు. విద్యార్థి దశలోని కాంగ్రెస్ పార్టీని ఇష్టపడి విద్యార్థి నాయకునిగా ఎదిగారు అని చెప్పారు. చిన్నారెడ్డి 1989, 1999, 2004, 2014 సంవత్సరాలలో వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని, అలాగే 2007 నుంచి 2009 సంవత్సరం వరకు దివంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పని చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ మలి ఉద్యమాన్ని చిన్నారెడ్డి లేవనెత్తారని 2000 సంవత్సరంలో 42 మంది తెలంగాణ శాసన సభ్యులను వనపర్తి గడ్డకు పిలిపించి తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియా గాంధీ కి లేఖ అందజేశారు. 2014 నుంచి 2023 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో వనపర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ పదవి రావడంలో చిన్నారెడ్డి పాత్ర అత్యున్నతమైనది అని గుర్తు చేశారు. పిసిసి పదవి రేవంత్ రెడ్డికి వచ్చిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అని కంఠ బద్ధంగా చెప్పిన ఏకైక వ్యక్తి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి అని గుర్తు చేశారు.

2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి చిన్నారెడ్డి కి క్యాబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి అలాగే మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ప్రజావాణి బాధ్యతలను అప్పగించారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను అతి త్వరగా సంబంధించిన శాఖ అధికారులకు నేరుగా ఫోన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నారు. పార్లమెంట్ ప్రచారంలో భాగంగా కొత్తకోట పట్టణానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ 14 నియోజకవర్గాలలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో ఆ బాధ్యతలను కూడా చిన్నారెడ్డికి ఇచ్చారు. అతి త్వరలో ఉమ్మడిమహబూబ్ నగర్ అభివృద్ధికి రాష్ట్ర అభివృద్ధికి సరైన ప్రణాళికను రచిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి చిన్నారెడ్డి అని చెప్పారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు, పెద్దమందడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లాయర్ త్రినాథ్, పెద్దమందడి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ వాహిద్, మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భీమ్ నాయక్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సింగల్ విండో డైరెక్టర్ వాకిటినరేష్, మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, పల్లె సత్యనారాయణ, ఐ.ప్రవీణ్ రెడ్డి, కొండ రవీందర్ రెడ్డి, మణిగిల్ల సురేష్ రాఘవేందర్ రెడ్డి, శివరాజ్, జయరాం, కృష్ణయ్య, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, నాగరాజు, రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పైరవి కారుల మాటలు నమ్మొద్దు

**– జులై మాసం తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం**
**– కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





వనపర్తి ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇప్పిస్తామని చెబుతూ డబ్బులు వసూలు చేసే పైరవీ కారులను నమ్మకూడదని, నేను కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతోందని ఎక్కడ ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 36 మందికి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, చెక్కులు మంజూరయ్యాయని, పెండింగ్ లో ఉన్న మరో 105 చెక్కులను త్వరలోనే అందిస్తామని ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ఎంపీపీ భారతి, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో సద్గుణ, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం

**– టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్**
**– కేశం నాగరాజు గౌడ్**



ఆత్మకూర్, జూన్ 28(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను మునిసిపాలిటీకి చెందిన 10% భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని టిపిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అన్యాయక్రాంతమైన భూములను టిపిసిసి కల్లుగీత కార్మిక అధ్యక్షులు గద్వాల్ టౌన్ ఆఫీసర్ సుధాకర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం నాగరాజు గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారాన్ని అడ్డం పెట్టుకొని యదేచ్ఛగా అక్రమాలకు భూ కబ్జాలకు పాల్పడ్డారని తెలిపారు. శిఖం భూములు ఆలయ భూములు చివరకు నాలాను కూడా కబ్జాలు చేసి వాటిపైన కాంప్లెక్సులు నిర్మించారని అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 44 ఎకరాల ఇప్పటికే 4ఎకరాల భూమి కబ్జా చేసి ప్లాట్లు చేసి అమాయకులకు విక్రయించారు. కబ్జాకు గురైన ఈ దేవాలయ భూమిని కబ్జాకోరుల చెర నుండి విడిపించి స్థానిక మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతో 25 లక్షల రూపాయలతో ఈ ఆలయ భూములను సుందరంగా తీర్చిదిద్ది ఆత్మకూరు పట్టణ ప్రజలకు కానుకగా అందజేస్తామన్నారు. కబ్జా దారుల నుండి తమ కార్యకర్తలకు బెదిరింపులు వస్తున్నాయని అటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని హెచ్చరించారు. ఇప్పటికైనా కబ్జా చేసిన వారు ఆ భూములను స్వచ్ఛంతంగా వదుకోవాలని హితో పలికారు. లేనిపక్షంలో ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. కబ్జా గురవుతున్న ఆలయ భూములు కబ్జాకు గురవుతున్న బిజెపి నాయకులు నోరు ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. జపం చేసే నాయకులు ఎల్లప్పుడు దేవుని జపం చేసే నాయకులు భూములు అన్ని అక్రంతమవుతున్న పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వారు కూడా



తమతో కలిసి వచ్చి కబ్జాకు గురైన భూములను కాపాడవలసిన బాధ్యత బిజెపి నాయకుల పైన కూడా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి బాలకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉంచాలి





ఆత్మకూర్, జూన్ 28(తీన్మార్ న్యూస్):ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆయా వార్డులో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రాజు శుక్రవారం ఉదయం 07:30 గం.లకు 10వ వార్డ్ లో గల సివిల్ హాస్పిటల్ ను సందర్శించి పరిసర ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎం.గాయిత్రి రవికుమార్ యాదవ్, కమిషనర్ ఏ.నాగరాజు, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ తబస్సుమ్ మోసిన్, వార్డు ఆఫీసర్ల, అర్పిలు,ఆశ వర్కర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఖమ్మం' కలల ప్రాజెక్ట్.. సీతారామ పంప్ హౌస్ ట్రయల్ రన్..

**గోదారమ్మ పరవళ్లకు పరవశించిన మంత్రి తుమ్మల..**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి వరప్రదాయని అయిన.. సీతారామ ప్రాజెక్ట్ చివరి దశకు చేరుకుంది.. ట్రయల్ రన్ కూడా పూర్తయింది.. ఆగస్టు 15 నాటికి సాగర్ లింక్ కెనాల్ కు అనుసంధానించి గోదావరి జలాలు అందించేందుకు సర్వం సిద్ధమైంది.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో సీతారామ ప్రాజెక్ట్ మొదటి పంప్ హౌస్ వద్ద ట్రయల్ రన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతుండటంతో ఆయన ఒక్కసారిగా పరవశించిపోయారు. ఆనందంతో భూమాతకు సమస్కరించారు మంత్రి తుమ్మల.. త్వరగా పనులు పూర్తి చేసి నీటిని అందించాలంటూ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వడమే తన చివరి కోరిక అన్నారు మంత్రి మంత్రి తుమ్మల. గోదావరి జిల్లాల మాదిరిగా ఖమ్మం జిల్లాలో సాగు ఇవ్వాలన్నది తన కోరికగా చెప్పారు. సీతారామ ప్రాజెక్ట్‌కు భూమి ఇచ్చిన వారికి పాదాభివందనాలు తెలిపిన తుమ్మల..అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారరని అభినందించారు. ఈ వర్షాకాలంలోనే లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

అర్ధరాత్రి సీతారామ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్ వద్ద ట్రయల్ రన్ నిర్వహించారు అధికారులు. గత ఇరవై రోజులుగా ట్రయల్ రన్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 15 లోగా సాగర్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలు అందించి.. వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం నా జీవిత ఆశయం.. లక్ష్యం అని గతంలో తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు పేర్కొన్నారు.. దానికి తగినట్లుగానే త్వరగా పనులు పూర్తిచేసేలా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఆగస్టు 15 కల్లా ప్రజెక్ట్ పూర్తి అయి.. గోదావరి జలాలు పరవళ్లు తొక్కనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్య శ్యామలం చేసే లక్ష్యంతో టీడీపీ హయంలో తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు. కానీ నిధుల సమస్యతో ఉమ్మడి రాష్ట్రంలో ఆ కల సాకారం కాలేదు. అనంతరం కేసీఆర్ కేబినెట్ లో తుమ్మలకు అవకాశం దక్కడంతో సీతారామకు పునాది పడింది. 2016 ఫిబ్రవరి 16న అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరిగాయి.. 2018లో తుమ్మల ఓటమితో నత్తనడకన కొనసాగాయి.. అనంతరం కాంగ్రెస్ లో చేరిన తుమ్మల నాగేశ్వరరావుకు మంత్రి పదవి దక్కడంతో ప్రాజెక్ట్ పనులు శరవేగంగా పూర్తయ్యాయి..

# ప్రజా ప్రతినిధులు ఎప్పటికీ ప్రజా సేవకులు

**- 19 నియోజకవర్గాల్లో వనపర్తిని ముందంజలో నిలిపేందుకే ప్రత్యేక దృష్టి**

**- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే**



వనపర్తి ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): పదవీకాలం తాత్కాలికమని ప్రజా ప్రతినిధిగా ఒక్కసారి ఎన్నికైతే సమాజంలో ఎప్పటికీ ప్రజా సేవకుల గానే మిగిలిపోతామని ఎక్కడ ఎవరు అసంతృప్తి చెందకుండా ప్రజాక్షేత్రంలో ప్రజాసేవను చేస్తూనే ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శాఖలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సాగు చేసిన పంటలను పక్కాగా నమోదు చేయించాలని సాగుచేసిన ప్రతి రైతు ప్రభుత్వం తరఫున లబ్ధి పొందేలా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరున ప్రజాధనం వృధా చేసింది తప్ప ప్రజలకు తాగునీటి సమస్యలు తీర్చలేదని నేడు నియోజకవర్గంలో కేవలం తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకే 3కోట్ల 60 లక్షలు ప్రత్యేకంగా కేటాయించామని అధికారులు తాగునీటిపరంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఇట్లు సమస్యలను పరిష్కరించి రైతులకు అత్యవసరమైన సేవలపట్ల విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సీజనల్ వ్యాధులను సంక్రమించకుండా తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పరంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామాలపై దృష్టి సారించి గుర్తించి బాగు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు వేతనాలు క్రమం తప్పకుండా అందించాలని ఎక్కడ జాప్యం రాకుండా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పార్టీలకతీతంగా పనిచేసే నియోజకవర్గం ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీటీసీలకు చేపట్టిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శాలువాలు పూలమాలలతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపిపి రఘు ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**- ఇసుక అక్రమ మాఫియా అరికట్టాలని వినతి**

**- విచారణ చేపడతానని జిల్లా ఎస్పీ హామీ**

**- ఇసుక అక్రమ రవాణా అడ్డుకుంటాం**

**- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండలం, పెద్ద రాజమూర్ గ్రామ శివార్లో గల వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్ మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో దేవరకద్ర మండలం, పెద్దరాజమూరు గ్రామానికి చెందిన బాధితులతో కలిసి ఎస్పీకి ఇసుక అక్రమ రవాణా గురించి వివరించారు. అనంతరం నేనుసైతం స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిడ్డి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత 3 నెలలుగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై దేవరకద్ర పోలీసులకు, డయల్ 100 కు ఫిర్యాదు చేసిన స్థానిక పోలీసులు పట్టించుకోవడంలేదని వారుఫిర్యాదులో మండిపడ్డారు. అంతేకాకుండా 100 నెంబర్ కు ఫిర్యాదు చేస్తే దాదాపు గంట తర్వాత వచ్చే దేవరకద్ర పోలీసులు ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోకుండా, అదే మాఫియాతో బేరసారాలు కుదురుకొని తిరిగి వెళ్ళిపోతున్నారని వారు ఆరోపణలు చేశారు. పట్టపగలు, రాత్రి అని తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. ఈ విషయమై మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

### ఇసుక అక్రమ రవాణాను....అడ్డుకుంటాం

దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ గ్రామంలో ఇసుక మాఫియా మళ్లీ, మళ్ళీ రెచ్చిపోతున్న అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్, రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా, మౌనంగా చోద్యం చూస్తున్నారని, గతంలో ఇసుక మాఫియాకు స్థానిక పోలీసులు, రెవిన్యూ కొమ్ముకాస్తున్నార దిడ్డి ప్రవీణ్ విమర్శించారు. ఇసుక మాఫియాపై వాల్టా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త,నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిద్ది ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# అల్లాయిడ్ హెల్త్ సైన్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

***మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి***



హన్మకొండ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆర్భాటంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన అల్లైడ్ హెల్త్ సైన్స్ కోర్సుల్లో కనీస వసతులు లేక సరైన పాఠ్యాంశాలు లేక బోధన సిబ్బంది కొరతతో ఈ సంవత్సరం 97% మంది ఫేల్ అయ్యారని అన్నారు. కోర్సు మొదలై రెండేళ్లు గడుస్తున్నా గాని ఇంతవరకు విద్యార్థులకు స్కాలర్షిప్ గాని స్టైఫండ్ గాని లేవని, కనీసం హాస్టల్ సదుపాయం కూడా లేకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితని వాపోయారు. వెంటనే అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులకు సరైన సిలబస్ ను రూపొందించాలని, వారికి క్వాలిఫైడ్ బోధన సిబ్బందిని నియమించాలని, అలాగే కోర్సులో చేరిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని స్కాలర్షిప్ లేదా స్టై ఫండ్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ, బాధ్యులు రవి కుమార్ సాయికిరణ్ ప్రశాంత్ హార్షిత శివ మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తకోట గురుకులాల్లో కౌన్సిల్ ఎన్నికలు






దేవరకద్ర, జూన్ 28(తీన్మార్ న్యూస్): కొత్తకోట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 2024-25 సంవత్సరానికి స్కూల్ కౌన్సిల్ విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకునేందుకు శుక్రవారం రోజు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ తో పాటు లిటరరీ,కల్చరల్, స్పోర్ట్స్, హెల్త్,డిసిప్లిన్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు ఓటు వేసి ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికల మాదిరిగా అదే పద్ధతిలో నిర్వహించి ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రాధాన్యతను విద్యార్థులు అర్థం చేసుకునే అవకాశం కల్పించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ పి.మాలతి అభినందించారు. ఈ విధంగా నిర్వహించే మాదిరి ఎన్నికలు భావి పౌరులకు వారి బాధ్యతను తెలియజేస్తాయని, ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సోమవారం రోజు విజేతలైన విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.మాలతి, ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే 10 శాతం క్యాష్ బ్యాక్.. ఆ యాప్ ఏంటంటే..?

ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్ ధర సామాన్యులను షాక్‌కు గురి చేస్తుంది. గతంలో గ్యాస్ సిలిండర్ అయిపోయాక బుక్ చేసుకోవడం అనేది పెద్ద ప్రహసనంగా ఉండేది. గ్యాస్ సిలిండర్ అయిపోయాక సంబంధిత డీలర్ ఆఫీస్‌కు వెళ్లి లైన్‌లో నుంచొని బుక్ చేశాక ఓ పది రోజులకు గానీ గ్యాస్ సిలిండర్ ఇంటికి వచ్చే కాదు. అయితే పెరిగిన టెక్నాలజీ కారణంగా ఇటీవల కాలంలో సిలిండర్ బుకింగ్ చాలా సింపుల్ అయిపోయింది. సింపుల్‌గా మన స్మార్ట్ ఫోన్ నుంచి గ్యాస్ బుక్ చేసుకుంటే రెండు రోజుల్లోనే సిలిండర్ ఇంటికి వచ్చేస్తుంది. ఈ నేపథ్యంలో చాలా యాప్స్ సిలిండర్ బుకింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఇంట్లో గ్యాస్ సిలిండర్ వాడకం అనేది సర్వసాధారణ విషయంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా గ్యాస్ కనెక్షన్‌లను సబ్సిడీపై అందించడంతో దేశంలో గ్యాస్ వినియోగం గణనీయంగా పెరిగింది. అయితే ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్ ధర సామాన్యులను షాక్‌కు గురి చేస్తుంది. తాజాగా ఎయిర్ టెల్ థ్యాంక్స్ యాప్ క్యాష్ బ్యాక్ ఆఫర్‌ను అందిస్తుంది. ఈ నేపథ్యంలో ఎంత మేర క్యాష్ బ్యాక్ అందిస్తుందో? ఓ సారి తెలుసుకుందాం.

డిజిటల్ చెల్లింపు సదుపాయాన్ని అందించే ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ ద్వారా ఎల్‌పీజీ సిలిండర్‌లను బుక్ చేసుకుంటే వినియోగదారులు 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. అయితే 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందడానికి కస్టమర్‌లు ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా గ్యాస్ బుకింగ్‌ల కోసం చెల్లింపు చేయాలి. ప్రస్తుతం, ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 803గా ఉంది. అయితే మీరు ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ ద్వారా ఎల్‌పిజి సిలిండర్‌ను బుక్ చేసి ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో చెల్లిస్తే మీకు 10 శాతం (రూ. 80) క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఈ విధంగా 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర మీకు రూ.723 అవుతుంది.

# జూల్1 నుంచి మారనున్న సిమ్ కార్డ్ రూల్స్.. ఇకపై ఆ ఆటలు సాగవు

వినియోగదారుల భద్రతను పెంచుతూ జూల్ 1వ తేదీ నుంచి సిమ్ కార్డులకు సంబంధించి నియమాలను మార్చనున్నారు. ఇందులో భాగంగానే మొబైల్ నంబర్ పోర్టబిలిటీకి సంబంధించి నిబంధనను మార్చాలని నిర్ణయించారు. సిమ్ స్వాప్ మోసాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రాయ్ తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ నిబంధనల ప్రకారం.. మారిన టెక్నాలజీతో పాటు నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా సైబర్ మోసాలు మాత్రం తగ్గడం లేదు. ఇలాంటి మోసాల్లో సిమ్ కార్డులకు సంబంధించినవి కూడా ఉన్నాయి. సిమ్ స్వాప్ పేరుతో ఇటీవల మోసాలు ఎక్కువవుతున్నాయి. మన ప్రమేయం లేకుండానే మన పేరు మీద ఇంకొకరు సిమ్ కార్డును తీసుకోవడమే సిమ్ స్వాపింగ్. అయితే ఇలాంటి మోసాలకు అడ్డుకట్ట వేయడాకి టెలికం సంస్థ ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల భద్రతను పెంచుతూ జూల్ 1వ తేదీ నుంచి సిమ్ కార్డులకు సంబంధించి నియమాలను మార్చనున్నారు. ఇందులో భాగంగానే మొబైల్ నంబర్ పోర్టబిలిటీకి సంబంధించి నిబంధనను మార్చాలని నిర్ణయించారు. సిమ్ స్వాప్ మోసాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రాయ్ తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ నిబంధనల ప్రకారం.. ఒకవేళ మీరు సిమ్‌కార్డును కోల్పోయినా, పాడైపోయినా వెంటనే సిమ్ తీసుకోవడానికి వీలుపడదు. ప్రస్తుతం సిమ్ కార్డ్ కోల్పోతే వెంటనే స్టోర్ నుంచి కొత్త సిమ్ తీసుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు కొత్త సిమ్ కార్డ్‌ను తీసుకోవడానికి కనీసం 7 రోజులు పాటు వేచి చూడాల్సిందే. ఏడు రోజుల లాకింగ్ వ్యవధి అమలు చేయనున్నారు. ఒక సిమ్ కార్డు కోల్పోతే అదే నెంబర్‌తో మరో సిమ్ కార్డ్ యాక్టివేట్ చేసుకోవాలంటే కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే. దీంతో ఒకవేళ మన ప్రమేయం లేకుండా మన సిమ్ కార్డును ఎవరైనా స్విమ్ స్వాపింగ్ చేస్తే తెలిసిపోతుంది. మీ ప్రమేయం లేకుండా ఏడు రోజుల పాటు సిమ్ డీ యాక్టివేట్‌లో ఉంటే, కచ్చితంగా మీ సిమ్ కార్డు విషయంలో అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుంది. దీంతో నేరాలు తగ్గుతాయి. ఇదిలా ఉంటే సిమ్ స్వాపింగ్ ద్వారా నేరస్థులు మీ నెంబర్ పై కొత్త సిమ్ ను యాక్టివేట్ చేసుకుంటారు. దీంతో మీ ఓటీపీలను సులభంగా యాక్సెస్ చేసి మీ ఖాతాల్లోని డబ్బును సులభంగా కాజేస్తున్నారు.

# నగరంలోని ముఖ్యమైన జంక్షన్ లను తనికిచేసిన జిల్లా ఎస్పీ

**తిరుపతి నగరంలో వన్ 'వే 'లను ను అమలు చేయాలి**

**ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

తిరుపతి: తిరుపతిలోని గాంధీ రోడ్డు, చిన్న బజారు వీధి, తీర్థకట్ట వీధి, బండ్ల వీధి,కరణాల వీధి మరియు బేరి వీధి వీధులలో ఖచ్చితముగా వన్ వే అమలు చేయాలి. పూల మార్కెట్ షాపులకు ఇరువైపుల ఉన్నటువంటి అడ్డంకులను తొలగించి పదచారులకు ఆటంకంలేకుండా చూడాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నార. శ్రీ గోవిందరాజస్వామి ఉత్తర మాడా వీధిలో వాహనాలు పార్కింగ్ అమలు చేయాలి. గోవిందరాజ స్వామి గుడి వెనకాల ఉన్నటువంటి స్టేట్ బ్యాంకు అధికారు లకు బ్యాంకు ముందు వాహనములు పార్క్ చేయనీయకుండా సెక్యూరిటీని ఉంచమని సూచించారు.రైల్వే స్టేషన్ ను ముందర పరిశీలించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడమన్నారు. రైల్వే స్టేషను ముందర ఆటో స్టాండ్ వారితో మాట్లాడి చిన్న సమస్యలు పరిష్కరించాలని ట్రాఫిక్ డిఎస్పీ ని ఆదేశించారు. తిరుపతిలో ని పంచముఖ ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న కృష్ణాపురం తానా జంక్షన్, ను నిత్యం రద్దీగా ఉండే గాంధీ రోడ్ ను పూల మార్కెట్ను, శ్రీ గోవిందరాజు స్వామి దక్షిణమాడా వీధి, రైల్వే స్టేషన్ ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ దారి మళ్లింపు సూచికలు ఏర్పాటు చేయమని ఆదేశించారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముఖ్యమైన కూడలల్లో ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కాకుండా మూక్య స్కూలు , కాలేజీ విద్యార్థులు వెళ్ళు సమయంలలో కూడా ట్రాఫిక్ సమస్య రాకుండా క్రమబద్ధీకరించాలని రమణ కుమార్ ట్రాఫిక్ డిఎస్పికి ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రమణ కుమార్ తిరుపతి ట్రాఫిక్, రవి మనోహరాచారి తిరుపతి, సిఐలు, ఎస్ ఐ లు ,మరియు సిబ్బందిపాల్గొన్నారు.

# స్క్రాప్ దుకాణానికి చేరిన పాఠ్యపుస్తకాలు

**గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్వాకం**

నాగర్ కర్నూలు: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చేతిలో ఉండాల్సిన పాఠ్యపుస్తకాలు చెత్తకుప్పకు చేరాయి.... ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 45 కట్టల పుస్తకాలు కనీసం సీల్ కూడా తీయనివి ఆరు నుంచి పదవ తరగతి వరకు కలిగిన ఇంగ్లీష్ పుస్తకాలు స్క్రాప్ కు చేర్చిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో సంచలనం రేపింది.... ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని స్క్రాప్ దుకాణానికి చేర్చారు... గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చెందిన ఇంగ్లీష్ పుస్తకాలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందజేయకుండా వాటిని నిలువ చేసి డబ్బులకు కక్కుర్తి పడి వాటిని స్క్రాప్ కింద విక్రయించేందుకు యత్నించిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారుల బాగోతాన్ని స్థానికులు బయటపెట్టారు. నిన్న రాత్రి పట్టణంలోని ఓ చెత్త కాగితాలు విక్రయించే డంపింగ్ దుకాణంలో అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాలను వారికి పంపిణీ చేయకుండా సంబంధిత అధికారులు వాటిని బహిరంగ మార్కెట్లో స్క్రాప్ కింద విక్రయించి డబ్బులు చేసుకునేందుకు కక్కుర్తి పడి విక్రయిస్తున్న సంగతి బహిరంగపరిచారు. వాటిని బహిరంగ మార్కెట్లో విక్రయించడం ఏమిటని వారు సంబంధిత అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాఠ్యపుస్తకాలను ఆటోలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందకుండా చేసిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు....

# యూ టర్న్ తీసుకుంటున్న స్కూల్ బస్సు.. కారు ఢీకొట్టడంతో బోల్తా..

హనుమకొండ: హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో యూ టర్న్ తీసుకుంటున్న స్కూల్ బస్సును కారు ఢీకొట్టింది. దీంతో బస్సు బోల్తాపడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు సహా ఆరుగురు గాయపడ్డారు. గురువారం సాయంత్రం ఏకశిలా పాఠశాలకు చెందిన స్కూలు బస్సు విద్యార్థులను దించడానికి వెళ్తున్నది. ఈ క్రమంలో కమలాపూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై యూటర్న్ తీసుకుంటున్నది. అదే సమయంలో వెనుకనుంచి వేగంగా దూసుకొచ్చిన కారు దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన బస్సు బోల్తా పడిపోయింది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి వెంటనే బస్సు ముందు వైపు ఉన్న అద్దాలు పగలగొట్టడానికి ప్రయత్నించాడు. ఇంతలో బస్సు కిటికీల్లోంచి దూకిన ఇద్దరు విద్యార్థులు అతనికి సహాయం చేయడంతో అద్దం వచ్చేసింది. దీంతో అందులో విద్యార్థులు ఒక్కొక్కరికిగా బయటకు వచ్చేశారు. ముగ్గురు విద్యార్థులు స్వల్ప గాయాలవగా, మిగిలినవారంతా క్షేమంగా బయటపడ్డారు. కాగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారు. ఇదంతా అక్కడ ఓ షాప్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.



# నూతన చట్టాలపై అవగాహన అవసరం

## పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

రామగుండం: కమిషనరేట్ పోలీసులకు ముగిసిన నెల రోజుల శిక్షణా తరగతులు. దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐజి, అన్నారు. భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్, నాగరిక్ సురక్ష సంహిత బి ఎన్ ఎస్ ఎస్, సాక్ష్యా అధినియం, 2023 పై పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు ముగిశాయి. అడిషనల్ డిసిపి రాజు అధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐజి హాజరై అధికారులు, సిబ్బంది తో మాట్లాడారు. జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమలులోకి వస్తున్నాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా




సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి, శిక్షణా తరగతుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. నెల రోజులపాటు సమయపాలన పాటిస్తూ అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన ఎసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, సంతోష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పి.వంశీకృష్ణ, బి శ్రీనివాస్, కే రాము, ఏ సంతోష్, కే శ్రీనివాస్, కానిస్టేబుల్ కే తిరుపతి, ఎన్. శ్రీనివాస్ లను సిపి ప్రశంస పత్రాలు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్స్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిని కాపాడుకుంటాం

హైదరాబాద్: సింగరేణి మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి ప్రాంత నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమావేశంఅయ్యారు.
కేటీఆర్ మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసింది. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కు అయి వాళ్లకు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. లాభసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహారణ కోసం సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ లు కుమ్మక్కు అయి నవ్వుకుంటూ సింగరేణి గనులను అమ్మకానికి పెట్టినట్లు ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోంది. కేసీఆర్ ప్రభుత్వ రంగ సంస్థలతో ఉద్యమ కాలం నాటి నుంచే పనిచేస్తున్నారు. సకల జనుల సమ్మె సమయంలో సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించింది . సమ్మె కాలంలో ఐదు దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలమైనయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ తెలంగాణ ఉద్యమ కాలంలో అద్భుతంగా పనిచేశాయి. హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు గొప్పగా పని చేశాయి ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం అనేది మన పార్టీ విధానం. ఉద్యమ కాలం నుంచి...ఆ తర్వాత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఇదే మా విధానం. అందుకే ప్రైవేటు కంపెనీలు ఎంత ఒత్తిడి తెచ్చిన పక్కకు పెట్టి... రైతు బీమాను ఎల్ఐసీ ఇచ్చాం. విద్యుత్ ప్రాజెక్టులను కట్టే బాధ్యతలను బీహెచ్ఈఎల్ కి అప్పగించాం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్ల పాటు సింగరేణి సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం పనిచేశామో ప్రతి సింగరేణి కార్మికునికి అవగాహన



ఉంది. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ...తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నాం. కానీ ప్రభుత్వం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం.. గెలిచి రెండు వారాలు కాకముందే బీజేపీ ఎంపీలు ఆ పార్టీ నాయకత్వం కలిసి తెలంగాణ బొగ్గు గనులను వేలంకు పెట్టాయి. తెలంగాణ గొంతుక పార్లమెంట్లో లేదన్న భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నాయి. కానీ సింగరేణి కోసం ఆది నుంచి పోరాటం చేసి... సింగరేణిని బలోపేతం చేసిందే బీఆర్ఎస్. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్న విషయం మర్చిపోతు న్నారు.
ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటామని అన్నారు.

# జులై 4 నుంచి ఈఏపీసెట్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం.. ఈ సర్టిఫికెట్లు తప్పనిసరి!

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి బీఈ/ బీటెక్/ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జులై 4వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కొత్త షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జులై 4వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి బీఈ/ బీటెక్/ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జులై 4వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కొత్త షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జులై 4వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. మొత్తం మూడు విడతల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. జులై 4 నుంచి 23 వరకు తొలిదశ, జులై 26 నుంచి ఆగస్టు 2 వరకు రెండోదశ, ఆగస్టు 8 నుంచి ఆగస్టు 15 వరకు చివరిదశ కొనసాగనుంది. కాగా మే 7 నుంచి 11వ తేదీ వరకు తెలంగాణ ఈఏపీసెట్ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించగా.. మే 18న ఫలితాలు విడుదలయ్యాయి. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 89.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఈ కింది ధ్రువపత్రాలను తమతోపాటు తీసుకురావల్సి ఉంటుంది. అవేంటంటే..

తొలిదశ కౌన్సెలింగ్
జులై 4 నుంచి జులై 12వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
జులై 6 నుంచి జులై 13వ వరకు ధ్రువపత్రాల పరిశీలన
జులై 8 నుంచి జులై 15 వరకు ఆప్షన్ల ఎంపిక
జులై 15న ఆప్షన్ల ఫ్రీజింగ్
జులై 19న సీట్ల కేటాయింపు
జులై 19 నుంచి జులై 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్
రెండోదశ కౌన్సెలింగ్
జులై 26న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
జులై 27న ధ్రువపత్రాల పరిశీలన
జులై 27 నుంచి 28 వరకు ఆప్షన్ల ఎంపిక
జులై 28న ఆప్షన్ల ఫ్రీజింగ్
జులై 31న సీట్ల కేటాయింపు
జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్
మూడోదశ కౌన్సెలింగ్
ఆగస్టు 8న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
ఆగస్టు 9న ధ్రువపత్రాల పరిశీలన
ఆగస్టు 9 నుంచి ఆగస్టు 10 వరకు ఆప్షన్ల ఎంపిక
ఆగస్టు 10న ఆప్షన్ల ఫ్రీజింగ్
ఆగస్టు 13న సీట్ల కేటాయింపు
ఆగస్టు 13 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్
కౌన్సెలింగ్‌కు తీసుకురావల్సిన సర్టిఫికెట్లు ఇవే..
పదో తరగతి మర్క్స్ మెమో
ఇంటర్మీడియట్ మార్కుల మెమో
ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్(టీసీ)
స్టడీ సర్టిఫికెట్
లేటెస్ట్ ఇన్‌కం సర్టిఫికెట్
కుల ధ్రువీకరణ సర్టిఫికెట్
తెలంగాణ ఈఏపీసెట్ 2024 హాల్‌టికెట్
తెలంగాణ ఈఏపీసెట్ 2024 ర్యాంక్ కార్డు
ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు

# సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన కార్యక్రమం

మద్దికేర: మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా స్థానిక కే.బావి వీధిలోని ఎంపీపీ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన కల్పించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా మాట్లాడుతూ వర్షాకాలంలో వేగంగా ప్రబలే మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా వంటి తదితర విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యాధుల నివారణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన పత్రాలను పంపిణీ చేశారు. వాతావరణంలో మార్పులు,ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.భోజనం చేసే ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, చెప్పులు ధరించాలని,బహిరంగ మల విసర్జన చేయరాదని,వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని అవగాహన కలిగించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ మాత్రలు వేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య కార్యదర్శి అంజలి,ఆశా కార్యకర్త ఫాతిమా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఉపాధ్యాయులు రమాదేవి,సత్తార్ సాబ్,సంధ్య,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# కేసీసీతో 3 లక్షల దాకా రుణసౌకర్యం

హైదరాబాద్: వ్యవసాయాభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వం రైతులకు చాలా సౌకర్యాలు కల్పిస్తోంది. వ్యవసాయం చేసే సమయంలో రైతులు ఎదుర్కొనే కీలక ఇబ్బంది.. పెట్టుబడికి అవసరమైన డబ్బు. సకాలంలో డబ్బు సర్దుబాటు కాక, ఆర్థిక సమస్యల వల్ల రైతులు కాడిని వదిలేస్తున్నారు. దీనికి పరిష్కారంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. దీని ద్వారా, రైతులు చాలా తక్కువ వడ్డీకి స్వల్పకాలిక రుణం పొందొచ్చు.వ్యవసాయ కార్యకలాపాల్లో ఆర్థిక సాయం అందించేందుకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద వ్యవసాయదార్లకు 4 శాతం వడ్డీ రేటుతో (పావలా వడ్డీ రుణం) రూ. 3 లక్షల వరకు బ్యాంక్ లోన్ లభిస్తుంది. రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకునే అప్పులతో పోలిస్తే ఈ రుణం చాలా చౌక. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద రైతులు సులభంగా రుణాలు పొందుతారు. కర్షకులను వడ్డీ వ్యాపారుల బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఐఅఅ ఉన్న రైతులకు రుణంతో పాటు మరికొన్ని సౌకర్యాలు కూడా లభిస్తాయి. ఐఅఅ హోల్డర్‌కు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉన్న రైతు మరణిస్తే, బీమా కంపెనీ నుంచి అతని కుటుంబానికి రూ. 50,000 వరకు ఆర్థిక సాయం అందుతుంది. ఒకవేళ ఆ రైతు శాశ్వత అంగవైకల్యానికి గురైనా రూ. 50,000 వరకు సాయం లభిస్తుంది. ఇతర నష్టాలకు రూ. 25,000 వరకు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డుతో పాటు రైతులకు పొదుపు ఖాతా, స్మార్ట్ కార్డ్, డెబిట్ కార్డ్ అందిస్తారు. ఆ ఖాతాలో చేసే పొదుపుపైవడ్డీ వస్తుంది. తీసుకున్న లోన్‌ను తిరిగి చెల్లించే విషయంలోనూ ఐఅఅ కార్డ్ హోల్డర్‌కు కొన్ని సౌలభ్యాలు ఉంటాయి. రుణం తిరిగి చెల్లించడానికి రైతుకు 3 సంవత్సరాల వరకు సమయం లభిస్తుంది.

కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి ఇస్తారు?
-- వ్యవసాయ భూమి యజమానులు (ఆ భూమిని వీళ్లు సాగు చేస్తుండాలి)
-- కౌలు రైతులు
-- మత్స్యకారులు
-- ఆక్వా రైతులు
-- రైతు సంఘాల (గ్రూప్‌లోని వ్యక్తులు (వ్యవసాయం చేస్తున్న వ్యక్తులై ఉండాలి)
-- గొర్రెలు, కుందేళ్లు, మేకలు, పందులు, పక్షులు, కోళ్ల పెంపకం రైతులు
-- పశు పోషణ వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో ఉన్న రైతులు లేదా పాడి రైతులు

కిసాన్ క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే రైతు వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలి, 75 సంవత్సరాలకు మించకూడదు.

అవసరమైన పత్రాలు
-- దరఖాస్తు ఫారం
-- ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వ్యక్తిగత గుర్తింపు డాక్యుమెంట్. ఇవి దరఖాస్తుదారు ప్రస్తుత చిరునామాతో ఉండాలి
-- భూమి పత్రాలు
-- దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో
-- బ్యాంక్ కోరిన సెక్యూరిటీ పత్రాలు

కిసాన్ క్రెడిట్ కార్డ్ కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి
-- ఐఅఅ పథకం ప్రయోజనాలను పొందేందుకు, రైతులు కోరుకున్న బ్యాంక్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.
-- హోమ్‌పేజీలో కనిపించే ఆప్షన్స్ నుంచి కిసాన్ క్రెడిట్ కార్డ్ ఆప్షన్ ఎంచుకోండి.
-- అప్లై బటన్ మీద క్లిక్ చేయండి.
-- ఇప్పుడు, స్క్రీన్ మీదకు ఒక దరఖాస్తు ఫారం వస్తుంది.
-- అక్కడ అడిగిన వివరాలన్నీ నింపి, సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయండి.
-- మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ ధృవీకరించుకుంటుంది.
-- అన్నీ సరిగా ఉంటే, కొన్ని రోజుల్లో ఐఅఅ జారీ అవుతుంది.

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు కోసం... మీరు కోరుకున్న బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి ఐఅఅ అప్లికేషన్ ఫారం నింపండి. ఆ ఫారానికి, అవసరమైన రుజువు పత్రాలు జత చేసి బ్యాంక్‌లో సమర్పించండి. మీ దరఖాస్తును బ్యాంక్ ప్రాసెస్

# బీజేపీ వైపు ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? కషాయదళంలో చేరేవారికి అడ్డంకులేంటి ?

హైదరాబాద్: రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ?
తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారథి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డికి జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జీగా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్ట్రానికి దూరంగా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని మరికొందరు గుర్తు చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న కాషాయ దళానికి పార్టీలో నెలకొన్న స్తబ్ధత కొంత ఇబ్బందికరంగా మారింది. పార్టీ అధిష్టానం త్వరితగతిన నిర్ణయం ప్రకటిస్తే, లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకునేపనిలో పడింది. ఈ సందర్భంలో బీజేపీ ఏం చేయబోతుంది..? ఆపరేషన్ ఆకర్ష్ చేపడతారా ? లేదా ? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ స్థానంలో నిలబడాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ పెట్టుకున్న టార్గెట్ అచీవ్ చేయడానికి ఇది క్లిష్ట సమయమనే చెప్పవచ్చు. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన 35 శాతం ఓట్లను కాపాడుకోవడం బీజేపీ ముందున్న సవాల్ . పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి బీజేపీ సిద్ధాంతాలు, మోదీ నాయకత్వంపై నమ్మకమున్న వారు పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని ఇప్పటికే రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఐదారుగురు బీజేపీలోకి వస్తారని జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే బీజేపీ ఫోకస్ మాత్రం ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ మీద లేదనే చెప్పాలి. కొత్త అధ్యక్షుడు వచ్చాక ఆయన చూసుకుంటారులే అన్నట్లు మిగతా నేతలు ఉన్నారు.కాంగ్రెస్‌లో చేరలేని పరిస్థితి ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ జెండా వైపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరాలంటే మాత్రం వారికి ఓ కండిషన్ అడ్డు వస్తోంది. ఎమ్మెల్యేలు బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాలనేది పార్టీ కండిషన్. గతంలో కమలం పార్టీలో చేరిన వారంతా అలానే వచ్చి బై ఎలక్షన్ ఎదుర్కొన్నవారే. మరీ ఇప్పుడు ఆ కండిషన్ కు కాస్త బ్రేక్ ఇస్తుందా లేక రాజీనామా చేసి రావాల్సిందే అంటుందా అన్న ప్రశ్న కూడా బీజేపీ వైపు చూసే నేతలను సందిగ్ధంలో పడేసింది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ను ఎలా చూస్తుందో వేచి చూడాలి..!

# మారుతున్న రైతు భరోసా రూల్స్...

## సగం మందికే పెట్టుబడి

హైదరాబాద్: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలైంది. పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలా కాకుండా ఈసారి అర్హులకే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈమేరకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు..ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకమైనా అర్హులకు అందినప్పుడే దాని ఉద్దేశం నెరవేరుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ అందించింది. దీంతో ఈ నిధులు పక్కదారి పట్టాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు, కొండలు, గుట్టలకు కూడా రైతుబంధు సాయం అందింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఈసారి అర్హులకే రైతుబంధు అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. పూర్త పారదర్శకంగా రైతుభరోసా స్కీమ్ అమలుచేస్తామని తెలిపింది.రైతుభరోసా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా సాగుభూమి వివరాలు సేకరిస్తోంది. రియల్ ఎస్టేట్ భూములు ఎన్ని ఉన్నాయి.. కొండలు, గుట్టలు ఎన్ని ఉన్నాయి. సాగులో లేని దేవాలయ భూములు, వక్ఫ్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు మూడు రోజుల్లో ఇవ్వాలని వ్యవసాయాధికారులకు సూచించింది.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఏటా రూ.10 వేల చొప్పున చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు అర్హులను ఎంపిక చేస్తోంది. ఇదే సమయంలో కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని తెలిపింది. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే ఈ స్కీం ఇంకా అమలు కాలేదు. ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా కింద రైతులకు మాత్రమే సాయం అందించే అవకాశం ఉంది. ఈ క్రమంలో అనర్హులను తొలగించి రైతు భరోసా సాయం అందించేందుకు కసరత్తు చేస్తోంది.రైతు భరోసా కొత్త మార్గదర్శకాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులు, బడా వ్యాపార వేత్తలకు పెట్టుబడి సాయం అందదు. బీడుభూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ పథకం వర్తించదు. దీంతో ప్రభుత్వానికి భారీగా నిధులు మిగులాయని సీఎం భావిస్తున్నారు. ఇక రైతుభరోసాను 5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి మాత్రమే వర్తింపజేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిని బీఆర్ఎస్ తప్పు పడుతోంది. కానీ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకారం.. రైతు భరోసా 10 ఎకరాలలోపు వారికే ఇవ్వాలని చాలా మంది రైతులు సూచించారు. ఈ నేపథ్యంలో అధికారికంగా మార్గదర్శకాలను వారం పది రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

# సీత రామ మోటార్ల ట్రైల్ రన్ సక్సెస్

**14000 కోట్ల తో ప్రాజెక్టు నిర్మాణం**

**పది లక్షల ఎకరాలకు సాగు నీరు**

**ఈ ఏడాది వైరా ప్రాజెక్టు వరకు నీళ్లు**

.....ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల చేసేందుకు ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రైయిల్ రన్ గటగా రాత్రి సక్సెస్ అయింది. గత వారం రోజుల నుంచి సీతారామ ప్రాజెక్టు మోటార్లని రన్ చేయడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చింది .సీతారామ ప్రాజెక్టు సక్సెస్ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 17 వేల కోట్ల రూపాయలు అంచనా తో పది లక్షల ఎకరాలకి సాగునీటిని అందించేందుకు కోసం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు గత ప్రభుత్వ హయాంలో చేపట్టారు .ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆటుపోటులను ఎదుర్కొంది. గత ప్రభుత్వంలో ఏడు వేల కోట్ల రూపాయలని సీతారామ ప్రాజెక్టు కోసం వ్యయం చేశారు. అయితే ఇప్పటికే కొన్ని చోట్ల భూసేకరణ సమస్యగా ఉంది .

ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం కూడా మోటార్లు సిద్ధం అయినప్పటికీ ఇంకా కాలువలు నిర్మాణం పూర్తి కాలేదు. అయితే కొంతమేరకు కాలువల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఏనుకూర్ నుంచి వైరా వరకు మరో కాలువని 90 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నారు . ఈ కాలువ నిర్మాణం ఆగస్టు నెలకి పూర్తి అవుతుంది. ఇది పూర్తి అయితే గోదావరి నుంచి సీతారామ ఎత్తి పోతల పథకం ద్వారా సాగునీటిని మోటార్ల ద్వారా తీసుకొని వైరా వరకు సాగునీరు వస్తుంది. వైరా రిజర్వాయర్ నుంచి నాగర్జున సాగర్ కాలువల ద్వారా సత్తుపల్లి వరకు సాగునీటిని అందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సారించి మంత్రి అయిన దగ్గర నుంచి నిరంతరం సీతారామ ప్రాజెక్టు కోసం నిర్మాణం కోసం పూర్తి చేసేందుకు అధికారులు వెంట పడటం జరిగింది. ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు సంబంధిం చి మోటార్ల ట్రైలరింగ్ గత రాత్రి అశ్వాపురం మండలం పీజీ కొత్తూరు వద్ద సక్సెస్ అయింది. ముందుగా ప్రాజెక్టు నిర్మాణాన్ని 13 వేల కోట్ల కి టెండర్లు పిలిచినప్పటికీ ఆ తర్వాత నిర్మాణ వ్యయం పెరగడంతో మొత్తం 17 వేల కోట్లకి పెరిగింది ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలకు భద్రాద్రి జిల్లాలో మూడు లక్షల ఎకరాలకి మహబూబాద్ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకి సాగునీరు అందనుంది

# తరగతి గదులు కట్టారు తాళాలు వేసుకున్నారు

తాండూర్: అందరు కష్టపడి చదువుకోవాలని అంటుంటారు. కాని వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ కాలేజీలో చదువుకోవాలంటే కష్టాలు పడాల్సిందే అనేలా పరిస్థితి తయారైంది. గురువారం కాలేజీలో జరిగిన సంఘటన వల్ల అయ్యో పాపం అమ్మాయిలు అనే మాటలు వినిపించాయి.

వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవలే రూ. 2 కోట్లతో అదనపు గదుల భవనం అందుబాటులోకి వచ్చింది. ప్రారంభం మరుసటి రోజు నుంచి కాలేజీలో కష్టాలు తిష్టవేశాయి. భవనం ప్రారంభమైన తరువాత గదులకు తాళం తీయకపోవడంతో విద్యార్థులు ఇరుకు గదులోనే చదువుకోవాల్సి వచ్చింది. గదులు తెరుచుకున్న కూడా విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. గదులైతే ఉన్నాయి కాని అందులో కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయలేదు. నేడు చేస్తారు.. రేపు చేస్తారు అనుకున్న విద్యార్థులకు నిరాశే ఎదురైంది. దీంతో గురువారం కాలేజీకి వచ్చిన అమ్మాయిలు పాత భవనంలో ఉన్న కుర్చీలను కొత్త భవనంలోకి మోసుకెళ్లారు.

బరువైనా మోసుకుంటూ వెళ్లి తరగతి గదిలో వేశారు. కనీస ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యతను విస్మరించడం పట్ల ప్రిన్సిపల్తో పాటు అద్యాపక సిబ్బందిపై విమర్శలు వచ్చాయి. నిబంధనలకు విరుద్దంగా కాలేజీ అమ్మాయిలతో బెంచీలను మోయించడం చర్చనీయాంశమైంది. చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులతో పనులు చేయించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపాల్ కు వివరణ అడుగుతే కాలేజ్ నిధులలో జీరో బ్యాలెన్స్ ఉందని తాము లేబర్ పెట్టే పరిస్థితిలో లేమని అందుకే విద్యార్థులు తమంతట తామే బెంచులు వేసుకుంటున్నారని చెప్పారు.

# ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్

హైదరాబాద్: సికింద్రాబాద్ వెళ్లాల్సిన శ్రీనివాస్ హయత్నగర్లో బస్ ఎక్కాడు. కండాక్టర్ టికెట్ కొట్టి ఇచ్చాడు. 40 రూపాయలు ఇవ్వమని చెప్పాడు. శ్రీనివాస్ మెల్లిగా ఐదు వందల రూపాయల నోట్ తీసి కండాక్టర్ చేతిలో పెట్టాడు. అసలే ఫస్ట్ ట్రిప్ కావడంతో చిల్లర లేదని చెప్పి టికెట్పై 460 అని రాసి ఇచ్చాడు. ఫోన్ చూస్తూ తను దిగాల్సిన స్టాప్లో దిగిపోయాడు. 460 రూపాయలు మర్చిపోయాడు. 40 రూపాయలు చిల్లర లేనందుకు శ్రీనివాస్కు 460 చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇది ఒక్క శ్రీనివాస్ అనుభవమే కాదు. మీరు హైదరాబాద్లో ఉండి ఉంటే కచ్చితంగా ఇలాంటి అనుభవాన్ని ఫేస్ చేసి ఉంటారు.ఆ కండాక్టర్ మంచి వాడు కాబట్టి చీటీపీ రాసి ఇచ్చాడు. వేరే వాళ్లు అయితే ఏకంగా వాగ్వాదమే పెట్టుకుంటారు. చిల్లర ఎక్కడి నుంచి తీసుకురావాలని చిర్రు బుర్రులాడుతారు. ఇప్పుడు అలాంటి వాటికి అవకాశం లేకుండా చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. హైదరాబాద్ సిటీ బస్లలో డిజిటల్ పేమెంట్స్ తీసుకురానుంది. ప్రయోగాత్మకంగా నిర్వహించిన ప్రక్రియ విజయవంతం కావడంతో ఇప్పుడు మరికొన్ని రూట్లలో ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. ఆర్టీసీ బస్లలో ప్రయాణించే వాళ్లకు చిల్లర బాధ అంతా ఇంతా కాదు. డిజిటల్ చెల్లింపులు వచ్చాక బయట చిల్లర దొరకడమే కష్టంగా మారిపోయింది. ఏటీఎంకు వెళ్లినా అక్కడ కూడ వంద, 200, 500 నోట్లే వస్తున్నాయి. దీంతో బస్ ఎక్కే వాళ్ల వద్ద చిల్లర కనిపించడం చాలా అరుదు. దీంతో నిత్యం ఆర్టీసీ సిబ్బందితో వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిని గమనించిన తెలంగాణ ఆర్టీసీ డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను బండ్లగూడ డిపోలో పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టింది. ఇది విజయవంతం కావడంతో డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను మిగతా ప్రాంతాలకు విస్తరించాలని చూస్తోంది. బండ్లగూడలోని 70 బసుల్లో ఫోన్పై, గూగుల్పే, పేటీఎం, డెబిట్ కార్డు, క్రెడిట్కార్డు ఉంటే టికెట్ తీసుకోవచ్చు. సుమారు నెల రోజుల నుంచి విజయ వంతంగా నడుస్తుందీ ప్రక్రియ. బండ్లగూడ డిపో బసుల్లో డిజిటల్ చెల్లింపుతో టికెట్ తీసుకోవడంలో ఉన్న లోపాలు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రయాణికుల ఇబ్బందులు, టికెట్ ఇవ్వడానికి చెల్లింపులకు ఎంత టైం పడుతుంది ఇలా అన్నింటినీ పరిశీలించింది ఆర్టీసి. పెద్దగా సాంకేతిక సమస్యలు తలెత్తలేదని గ్రహించి మిగతా ప్రాంతాలకు విస్తరించాలని ఆలోచనలో ఉందీ ఆర్టీసీ. గ్రేటర్ పరిధిలో ఉన్న దాదాపు 2900 బస్సుల్లో ఈ డిజిటల్ చెల్లింపు ప్రక్రియను త్వరలోనే ప్రవేశ పెట్టనున్నారు.దీని వల్ల 15 లక్షల మందికిపైగా ప్రయాణికులకు మేలు జరుగుతుందని సిబ్బం దిపై చిల్లర ఒత్తిడి తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# నీటి వనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయాలి

హైదరాబాద్ జూన్ 28: కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ రాజీవ్ గౌబా గురువారం జలశక్తి అభియాన్పై అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహకులు, కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి వనరుల వినియోగం కోసం శాస్త్రీయ ప్రణాళికలను రూపొందించాలని, వనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరుల వివరాలను కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఉపాధి హామి పథకం, కాంపా, ఫైనాన్స్ కమిషన్ తదితర పథకాల కింద లభించే నిధులను నీటి సంరక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గతేడాది అమృత్ సరోవర్ కార్యక్రమం కింద 75 వేలకు పైగా కొత్త నీటి వనరులను నిర్మించినందుకు ప్రధాన కార్యదర్శులను ఆయన అభినందించారు.ఈ సంవత్సరం నారీ శక్తి సే జలశక్తి అభియాన్ ఇతివృత్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలను భాగస్వాములను చేసి నీటి నిర్వహణలో వారికి శిక్షణ ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాష్ట్రాలను కోరారు. నీటి వినియోగంపై నిర్ణయం తీసుకోవడంలో మహిళల పాత్ర పెరగాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. గ్రామీణ, పట్టణ నీటి సరఫరా కోసం రాష్ట్రాలు సమగ్ర వాడఓ విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు. సరైన క్లోరినైజేషన్ చేసి నాణ్యమైన తాగునీటి సరఫరా జరిగెలా చూడాలని అన్నారు. వర్షపు నీటి సంరక్షణ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని, పట్టణ ప్రాంతాల్లోని నీటి వనరుల ఆక్రమణలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నీటి వనరులకు ఆధారమైన చెరువులు, కుంటలలో పూడిక తీయటం, శుభ్రపరచడం, భూగర్భజలాల రీఛార్జ్ కోసం పాడుబడిన బోర్వెల్లను పునరుద్ధరించడం, నీటి వనరులను జియో ట్యాగింగ్ చేయడం, పరీవాహక ప్రాంతాలలో అటవీ పెంపకం, చిన్న నదుల పునరుజ్జీవనం వంటివి జలశక్తి అభియాన్లో ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దూకుడు... ప్లస్సా... మైనస్సా,,,,

హైదరాబాద్: దూకుడు కొన్నిసార్లు సక్సెస్ ఫార్ములా అవుతుంది. మరికొన్ని సార్లు పెద్ద దెబ్బే తగిలేలా చేస్తోంది. రాజకీయ రంగంలో కూడా అంతే. దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి. కొన్ని సార్లు ఆ దూకుడు నిర్ణయాలే ప్రత్యర్థులకు అస్త్రాలుగా మారతాయి. ఇక తెలంగాణ పాలిటిక్స్ విషయాలకు వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత. ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది.ప్రతిపక్షంలో ఏ పార్టీ అయినా, లేదా పొలిటికల్ లీడర్ అయినా దూకుడుగా ప్రభుత్వం మీదకి వెళ్లడం వల్లే ప్రజల్లో ఓ ఇమేజ్ బిల్డ్ అవుతుంది. కాని అధికారం పక్షంలో ఉన్న వారికి మాత్రం చట్టం, నిబంధనలు, ప్రజల మూడ్ వంటివి ఆ దూకుడుకు ప్రతిబంధకాలు. ఆచి తూచి నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి అధికారంలో ఉన్న వారిది. అయితే ప్రతిపక్షంలో చేసినట్లే ఇప్పుడు పాలనాపరంగాను, రాజకీయంగాను చేస్తే మాత్రం ఎదురు దెబ్బలు తప్పవు. ప్రతిపక్షంలో ఉన్న దూకుడు స్వభావమే ఇప్పుడు రేవంత్ రెడ్డిని దెబ్బ తీస్తోందా అంటే అవుననే చెప్పాలి. అందుకు రెండు ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఒకటి పాలన పరమైనది, అయితే రెండోది పార్టీ రాజకీయానికి సంబంధించినది. పాలనా పరమైన విషయానికి వస్తే.. రాష్ట్ర చిహ్నంలో మార్పు. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేపట్టాలని రేవంత్ రెడ్డి తీసుకున్న దూకుడు నిర్ణయంపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్రంగా చర్చ సాగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ వంటివి తొలగిస్తారన్న ప్రచారం జరిగింది. ఇవి రాజకరికపు ఆనవాళ్లు అన్న వ్యాఖ్యలు అధికార పక్షం నుండి వినపడ్డాయి. కాని కాకతీయుల వైభవం, చార్మినార్ సింబల్ అనేది తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశం. వీటిని తొలగిస్తారన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ నేతలు చక్కగా వాడుకున్నారు. ప్రజల్లో కూడా కొంత భావోద్వేగం బయపడింది. దీంతో సర్దుకున్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై శాసన సభలో అన్ని పార్టీలతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తానని చెప్పి రాష్ట్ర చిహ్నం మార్పును పక్కన పెట్టారు. అంటే ప్రజలను తన ఆలోచన ప్రకారం సిద్ధం చేయకుండా భావోద్వేగమైన అంశాల్లో ఒకే సారి మార్పులు చేపడితే వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి కొంత ఆలస్యంగా గ్రహించారు. దూకుడుగా నిర్ణయం తీసుకోవాలనుకున్నా... ఇది ప్రజల భావోద్వేగాలతో ముడి పడిన విషయమని పాక్షికంగా మార్పు నిర్ణయాన్ని పక్కన పెట్టారు. ఇక ఇప్పుడు రాజకీయంగా చూస్తే... జీవన్ రెడ్డి వ్యవహారం రేవంత్ రెడ్డి దూకుడు నిర్ణయానికి మరో ఉదాహరణ. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రాజకీయంగా కాంగ్రెస్ తీవ్ర దుస్థితిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ కు పెద్ద పెద్ద నేతలే కారెక్కేసారు. కాని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కేసీఆర్ ఆహ్వానించినా పార్టీలో చేరనని, సున్నితంగా తిరస్కరిం చారు. ఆ సమయంలో జీవన్ రెడ్డి సీనియర్ లీడర్ గా తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీలోను సీనియర్. అధిష్టానానికి విధేయుడు. సౌమ్యుడు. అంతే కాదు ఎలాంటి మరకలు లేని వ్యక్తిత్వం. అలాంటి లీడర్ కు తెలియకుండా.. తనపై పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను రేవంత్ గుట్టు చప్పుడు కాకుండ పార్టీలోకి తీసుకురావడం ఇప్పుడు కాంగ్రెస్ లో చర్చాంశనీయంగా మారింది.సాధారణంగా పార్టీలో ఎవరైనా కొత్తగా చేరాలంటే ఏ జిల్లా నేత అయితే చేరతారో.... ఆ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తారు. ఆ చేరే నాయకుడి వల్ల రాజకీయంగా జిల్లాలో చూపే ప్రభావాన్ని అంచనా వేస్తారు. స్వంత పార్టీ నేతల ఇబ్బందులపైన చర్చించాకే... కొత్త లీడర్ ను చేర్చుకుంటారు. లేదంటే జిల్లాలో ముఖ్యమైన సీనియర్ లీడర్ తో అయినా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. అలాంటిది ఏకపక్షంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ను పార్టీలోకి తీసుకోవడం ఓ దూకుడు నిర్ణయంగానే చెప్పాలి. ఈ నిర్ణయంతో కినుక వహించిన జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. తనకు తెలియకుండా సంజయ్ కుమార్ ను ఎలా పార్టీలో చేర్చుకుంటారని అసమ్మతి గళం విప్పారు. దీంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు ఆయనతో చర్చించి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉండటం వల్ల జీవన్ రెడ్డి రాజీనామా చేసే విషయంలో వేచి చూసే ధోరణితో ఉన్నారు.. పార్టీ లైన్ ఇది కాదని సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి కొంత ధిక్కార స్వరం వినిపించడం జరిగింది.ఈ వ్యవహారం టీ కప్పులో తుపానుగా ఉంటుందా.. లేక రాజకీయ తుపానుగా రానున్న రోజుల్లో దారి తీస్తుందా వేచి చూడాలి. ఎందుకంటే.. ఎన్నికల ముందు కాంగ్రెస్ లోచాలా మంది సీఎం సీటు ఆశించిన వారే. ఈ తరహా దూకుడు అలాంటి కొంత మంది అసంతృప్త నేతలకు అస్త్రంగా మారే ప్రమాదం లేకపో లేదు. సీఎం సీటుకు తనతో పాటు పోటీ పడిన నేతలతో పోల్చితే.. రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించారనడంలో సందేహం లేదు. సీనియర్లు కాదని, మంత్రి పదవి చేపట్టని రేవంత్రెడ్డిని ఏకంగా కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు. ఇప్పుడు అదే దూకుడు తనకు మేలు చేస్తుందా.. లేదా రాజకీయంగా కీడు చేస్తుందా అన్నది మాత్రం రానున్న రోజుల్లో అర్థం అవుతుంది. జాతీయ పార్టీల కోణం నుండి చూస్తే... స్టీరింగ్ మనచేతిలో ఉన్నా... అధిష్టానం డైరెక్షన్లోనే బండి నడపాల్సి ఉంటుంది.ఇది రేవంత్ రెడ్డికి తెలియని దేమి కాదు.కాని ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాతే దానిఫలితాలే... మన పని తీరుకు గీటురాయిగా నిలుస్తాయి. తీసుకున్న నిర్ణయం దూకుడుతనంతో తీసుకున్నాడా... లేదా ఆలోచించి తీసుకున్నాడా అని.చూద్దాం రానున్న రోజుల్లో ఈ దూకుడు మరిన్ని విజయాలను రేవంత్ రెడ్డికి అందిస్తుందా... లేక బ్రేక్ వేస్తుందాఅన్నది తేలాలంటే మాత్రంకొంతకాలంవేచి చూడాల్సిందే.

# పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు

కామారెడ్డి: పిట్లం మండల పరిధిలో గల బ్రాహ్మణపల్లి గేటు వద్ద గురువారం నాడు పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు ఈ తనిఖీలు పిట్లం సబ్ ఇన్స్పెక్టర్ నిరీక్ష్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ లింబాద్రి గారి ఆధ్వర్యంలో తనిఖీలను నిర్వహిస్తున్నట్టు ఎస్సై లింబాద్రి తెలిపారు

వాహన చోదకులు బండికి సంబంధించినటువంటి పత్రాలు బండికి వెనకాల ముందు భాగాన నెంబరు ప్లేటు కచ్చితంగా ఉండాలని బండికి సంబంధించినటువంటి ఇన్సూరెన్స్ గాని ఆర్సి గాని లైసెన్స్ గాని ఏవీ లేకున్నా బండ్లను వెంటనే సీజ్ చేయడం జరుగుతుందని వారు విజేత ప్రతినిధితో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి చారి సాయ గౌడ్ మరియు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గొర్రెల డొంక కదులుతోంది..

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గొర్రెల పథకం కుంభకోణానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఓఎస్టీగా వ్యవహరించిన కళ్యాణ్ కుమార్ ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసును మరింత లోతుగుగా దర్యాప్తు చేపట్టిన అధికారులకు విస్తుపోయే వాస్తవాలు తెలుసుకున్నట్టు సమాచారం.బీఆర్ఎస్ హయాంలో పశుసంవర్థక శాఖ మంత్రిగా చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్కు ఓఎస్టీగా పనిచేశాడు గుండమరాజు కళ్యాణ్ కుమార్. ఇతను మీడియేటర్ల ద్వారా తన సన్నిహితుల బ్యాంకు ఖాతాలకు లంచం సొమ్మును బదిలీ చేయించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. తెలంగాణ వ్యాప్తంగా షీప్ రియరింగ్ డిస్ట్రిబ్యూషన్ పథకాన్ని పర్యవేక్షించిన కళ్యాణ్ కుమార్తో పాటు మరికొందరు అనధికారికంగా ఒక్కో యూనిట్కు రూ.2 వేల చొప్పున లబ్ది పొందినట్లు దర్యాప్తులో తేలింది. సంబంధిత సొమ్మును మీడియేటర్ల నుంచి తన సన్నిహితుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్న విషయాన్ని ఏసీబీ వెలిబుచ్చింది. నగదు బదిలీ అయిన రోజు జరిగిన ఫోన్ సంభాషణలను రికార్డు చేయడం ద్వారా కీలక ఆధారాలను ఏసీబీ అధికారులు గుర్తించారు.గొర్రెల పథకంలో రామరాజు అనే వ్యక్తి దాదాపు 380 యూనిట్లను సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఈ క్రమంలోనే రామరాజు వద్ద పని చేసిన వినయ్కి చెందిన బ్యాంకు ఖాతాను ఏసీబీ అధికారులు పరిశీలించారు. గతేడాది నవంబర్ 4న మధ్యాహ్నం 1.47 గంటల సమయంలో వినయ్కు రామరాజు ఫోన్ చేసినట్లు తేలింది. రెండు ఫోన్ నెంబర్లను సమకూర్చి వాటికి నగదు బదిలీ చేయాలని వినయ్కు సూచించినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే వినయ్ బ్యాంక్ ఖాతా ద్వారా పశుసంవర్థక శాఖలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి ఫోన్ నెంబర్ ఆన్లైన్లో 50 వేలు బదిలీ చేసినట్లు గుర్తించారు. అలాగే, కళ్యాణ్ సన్నిహితుడి భార్య ఖాతాకు 2 లక్షలు బదిలీ చేసినట్లు వెల్లడైంది. నగదు బదిలీ జరిగిన రోజు సదరు సన్నిహితుడు ఉదయం 10.59 గంటలకు కళ్యాణ్ కుమార్కు ఫోన్ చేసినట్లు తేలింది. కళ్యాణ్ రెగ్యులర్గా మహిళా ఉద్యోగితో ఫోన్లో మాట్లాడినట్లు తెలుసుకున్నారు అధికారులు.వినయ్, రామరాజు నుంచి మహిళా ఉద్యోగికి ఎలాంటి ఫోన్ కాల్స్ లేవు. గొర్రెలను సమకూర్చడంలో కీలకంగా వ్యవహరించిన రామరాజు నుంచి కళ్యాణ్కు అనధికారికంగా నగదు సమకూరినట్లు అధికారులు గుర్తించారు. రామరాజు తన ఉద్యోగి వినయ్ ద్వారా కళ్యాణ్కు సన్నిహితంగా ఉన్న మహిళా ఉద్యోగి ఖాతాకు నగదు బదిలీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. అదే రోజు మహిళా ఉద్యోగికి కళ్యాణ్ కుమార్ రెండుసార్లు ఫోన్ చేయగా, ఆమె మరో రెండు సార్లు ఫోన్ చేసినట్లు గుర్తించారు. అలాగే, కళ్యాణ్ కూమార్ సీఆర్డీఏ విశ్లేషించగా మహిళా ఉద్యోగి నుంచి 1894 ఇన్కమింగ్ కాల్స్ ఉన్నట్లు, కళ్యాణ్ నుంచి మహిళా ఉద్యోగికి 1311 ఔట్ గోయింగ్ కాల్స్ ఉన్నట్లు వెల్లడైంది. రామరాజు డ్రైవర్ నుంచి 161 సీఆర్పీసీ కింద ఏసీబీ వాంగ్మూలం సేకరించింది. ఈ క్రమంలో రామరాజు తరచూ కళ్యాణ్ కుమార్ను కలిసేవాడని తేలింది. అలాంటి సమయాల్లో రామరాజు నగదు రూపంలో కళ్యాణ్కు డబ్బు ముట్టజెప్పేవాడని గుర్తించారు. రామరాజుతోపాటు ఇదే కేసులో ప్రధాన నిందితుడు మొహిదుద్దీన్ లాంటి మరికొందరు దళారులు బృందంగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల యూనిట్లను సరఫరా చేసినట్లు గుర్తించారు. ఇలాంటి వారితోనే కళ్యాణ్ దందా నడిపించినట్లు అధికారులు గుర్తించారు. ఈ బృందం క్షేత్ర, జిల్లా, రాష్ట్రస్థాయిలో అధికారులతోపాటు కీలక ప్రజాప్రతినిధులకు స్థాయిలవారీగా లంచాలు ముట్టజెప్పినట్లు వెల్లడైంది. ఒక్కో యూనిట్కు 2 వేల రూపాయల చొప్పున కళ్యాణ్ సహా మరికొందరు లబ్ధి పొందినట్లు తేలింది.

# 105 శాతం పెరిగిన మెట్రో ఆదాయం



హైదరాబాద్: నిత్యం అనేక వేల మంది ప్రయాణికులను గమ్యానికి చేరుస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది హైదరాబాద్ మెట్రో.తొలినాళ్లలో కాస్త ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తూ మరో పక్క ప్రయాణికుల అవసరాలు తీరుస్తూ దూసుకుపోతోంది. అయితే హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఆదాయం ఏకంగా 105 శాతం పెరిగిందని నిర్వహణ సంస్థ ఎల్ అండ్ టీ మెట్రో వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1407-81 కోట్ల రాబడి వస్తే గత ఆర్థిక సంవత్సరానికి రూ.703.20 కోట్లు మాత్రమే వచ్చింది.గడిచిన ఆరేళ్లుగా హైదరాబాద్ సిటీలో మెట్రో రైళ్ల వ్యవస్థను నడుపుతున్నారు. కోవిడ్ సమయంలో మెట్రో భారీగా నష్టాలను చవిచూసింది. 2022 మార్చి 31 నాటికి రూ.4108.37 కోట్లు ఉండగా 2023 కు వచ్చేసరికి రూ. 5424.37 కోట్లకు చేరుకుంది. ఇక ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.5979.36 కోట్లకు చేరుకుందని ఎల్ అండ్ టీ వెల్లడించింది.ఎండల ప్రభావం ఒక్కటేకాదు..సమయం కలిసి వస్తుందనుకునే వారి సంఖ్య పెరగడంతో మెట్రోకు ఆదరణ తగ్గడం లేదు. సోమవారం ఉదయం రోజువారీ కంటే ముందే సేవలు ప్రారంభిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సేవలను పొడిగించారు. గత రెండు నెలలలో చూస్తే 1,23,95,205 మంది మెట్రోలో ప్రయాణించారు. అంటే రోజువారి సగటున చూస్తే 4.13 లక్షల మంది ప్రయాణించారు. మే నెలలో 1,31,05,805 మంది ప్రయాణించారు. రోజువారి సగటున 4.22 లక్షల మంది ప్రయాణించారు. రద్దీకి తగినట్టు లేక?: ప్రయాణికుల సంఖ్య 6 లక్షల మందికి పెరగాల్సి ఉందని మెట్రో వర్గాలు అంటుంటే?ఉదయం, సాయంత్రం కార్యాలయాల వేళల్లో విపరీతంగా రద్దీ ఉంటోందని దానికి సరిపడా మెట్రోలు లేవని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# ఫైనల్ పోరుకు ముందే కష్టాల్లో సౌతాఫ్రికా..
## కుటుంబాలతో కలిసి ఎయిర్ పోర్ట్‌లోనే..

టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్ భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య బార్బడోస్‌లో జరగనుంది. అయితే, ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముందే బార్బడోస్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. బార్బడోస్ విమానాశ్రయంలో ఒక విమానం కూలిపోవడంతో విమానాశ్రయాన్ని పూర్తిగా మూసివేశారు. ఈ కారణంగా కుటుంబాలతో సహా దక్షిణాఫ్రికా ఆటగాళ్లు చాలా గంటలపాటు విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. వాస్తవానికి, దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్ మ్యాచ్ కోసం బార్బడోస్ చేరుకోవలసి ఉంది. కానీ, వారు ఫ్లైట్‌ను అందుకోకముందే, బార్బడోస్‌లో ఒక ప్రైవేట్ విమానం ల్యాండింగ్ విఫలమైంది. ఈ ఘటనతో కలకలం రేగడంతో భద్రతా తనిఖీల దృష్ట్యా విమానాశ్రయ అధికారులు ల్యాండింగ్, టేకాఫ్‌ను నిషేధించారు. ఈ కారణంగా, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు చాలా సేపు విమానాశ్రయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది.

దక్షిణాఫ్రికా ఓటమి చవిచూస్తుందా?

ట్రినిడాడ్ వేదికగా దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తొలి సెమీఫైనల్ జరిగింది. రెండు జట్ల మధ్య మ్యాచ్ ముగియడంతో, మొత్తం జట్టు తమ చివరి మ్యాచ్ కోసం బార్బడోస్‌కు బయలుదేరింది. అయితే, ట్రినిడాడ్ విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, బార్బడోస్



విమానాశ్రయంలో ఒక చిన్న ప్రైవేట్ విమానాన్ని ల్యాండింగ్ చేయడంలో కొన్ని సమస్యలు ఉన్నాయని పైలట్ తెలుసుకున్నాడు. దాని కారణంగా విమానాశ్రయం మొత్తం మూసివేశారు. ఆ తరువాత, సౌతాఫ్రికా జట్టు ఆటగాళ్లు వారి కుటుంబాలతో కలిసి 6 గంటల పాటు ట్రినిడాడ్‌లో చిక్కుకున్నారు. వారితో పాటు, వ్యాఖ్యాతలు, ఐసీసీ మ్యాచ్ అధికారులు కూడా విమానాశ్రయంలోనే చిక్కుకున్నారు. దీనిపై కొందరు స్పోర్ట్స్ జర్నలిస్టులు సోషల్ మీడియాలో ఫిర్యాదు చేశారు. దక్షిణాఫ్రికా జట్టు అక్కడి నుంచి వెళ్లగలిగిందా లేదా అనే సమాచారం ఇంకా అందలేదు.

# ఇంగ్లాండ్‌పై రివెంజ్ అదిరింది..
## టీమ్ఇండియా ఫైనల్‌కు చేరింది

గయానా: రెండేళ్ల కిందట జరిగిన ఘోర పరాభవానికి అద్భుతమైన రివెంజ్. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఈసారి కూడా హాట్ ఫేవరెట్. కానీ, బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన టీమ్ఇండియా ముందు ఈసారి ఆ జట్టు విన్యాసాలు సరిపోలేదు. దీంతో ఇంగ్లిష్ జట్టును చిత్తు చేసిన భారత్.. మూడోసారి టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. వరుసగా విజయాలు సాధించిన రెండు టీమ్‌లు ఫైనల్‌లో తలపడనుండటం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

బౌలర్లు విజృంభించిన వేళ రెండో సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను భారత్ 68 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఈ మెగాటోర్నీలో ఓటమి అన్నదే ఎరుగకుండా జైత్రయాత్ర చేస్తున్న టీమ్ఇండియా.. టైటిల్ కోసం ఫైనల్‌కు చేరింది. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (57: 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకంతో విరుచుకుపడగా, సూర్యకుమార్ యాదవ్ (47: 36 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగాడు. హార్దిక్ పాండ్య (23: 13 బంతుల్లో 2 సిక్స్‌లు, 1 ఫోర్), జడేజా (17రి: 9 బంతుల్లో 2 ఫోర్లు) పరుగులు చేశారు. విరాట్ కోహ్లి (9), రిషబ్ పంత్ (4) నిరాశ పరిచారు. ఇంగ్లిష్ బౌలర్లలో క్రిస్ జోర్డాన్ 3 వికెట్లు తీశాడు. టోప్లే, జోఫ్రా ఆర్చర్, సామ్ కరన్, ఆదిల్ రషీద్ ఒక్కో వికెట్ పడగొట్టారు.



అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 16.4 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ జోస్ బట్లర్ (23), హ్యారీ బ్రూక్ (25), జోఫ్రా ఆర్చర్ (21) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు. భారత బౌలర్లు అక్షర్ పటేల్ 3, కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 2 వికెట్లు తీసి ఆ జట్టు పతనాన్ని శాసించారు. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించింది. అక్షర్ బౌలింగ్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు మొయిన్ అలీని రిషభ్ పంత్ స్టంపౌట్ చేయడం ఆటకే హైలైట్‌గా నిలిచింది.

# దక్షిణాఫ్రికా మహిళా జట్టుతో ఏకైక టెస్టు..
## భారత ఓపెనర్ల సరికొత్త రికార్డు

ఇంటర్నెట్ డెస్క్: భారత మహిళా క్రికెటర్లు చరిత్ర సృష్టించారు. టెస్టుల్లో తొలి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నమోదు చేసిన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో స్మృతి మంధాన (149), షఫాలీ వర్మ (128రి) సెంచరీలు బాదేశారు. దీంతో తొలి వికెట్‌కు 292 పరుగులు (52 ఓవర్లలో) జోడించారు. ఇప్పటివరకు మహిళా టెస్టు క్రికెట్ చరిత్రలో తొలి వికెట్‌కు 241 పరుగులు చేసిన కిరణ్ బలుచ్, సజ్జిదా షా జోడీ రికార్డును భారత బ్యాటర్లు అధిగమించారు. మరింత దూకుడుగా ఆడే క్రమంలో స్మృతి మంధాన పెవిలియన్‌కు చేరింది.

లంచ్ బ్రేక్‌కు ఇలా..

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక తొలి టెస్టు మ్యాచ్‌లో భారత అమ్మాయిలు శుభారంభం చేశారు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ జట్టు తొలి రోజు లంచ్ బ్రేక్ సమయానికి వికెట్ నష్టపోకుండా 130 పరుగులు చేసింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (65రి), స్మృతి మంధాన



(64రి) అర్ధశతకాలు సాధించారు. ఆరుగురు దక్షిణాఫ్రికా బౌలర్లు ప్రయత్నించినా వికెట్ మాత్రం తీయలేకపోయారు.

# వారెవ్వా.. అదిరిపోయే ధోనీ న్యూ లుక్ చూశారా?

మిస్టర్ కూల్ ధోనీకి ఫ్యాన్ ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఇటీవల జరిగిన ఐపీఎల్‌లో లోయర్ ఆర్డర్‌లో వచ్చి.. వరుస సిక్సర్లు, ఫోర్లు బాదినప్పుడు మైదానమంతా 'ధోనీ' స్లోగన్స్‌తో మారుమోగి పోయింది. అతడికి క్రికెట్‌తోపాటు ఫ్యాషన్‌పైనా మక్కువ ఎక్కువే. అందుకే తరచూ హెయిర్‌స్టైల్ మారుస్తూ.. సరికొత్తగా కనిపిస్తుంటాడు. ఐపీఎల్ సీజన్‌లో లాంగ్ హెయిర్‌తో ఉన్న ధోనీ.. తాజాగా స్టైల్ మార్చేశాడు. దీనికి సంబంధించిన ఫొటోలను ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు."మన యంగ్ డైనమిక్ అండ్ హ్యాండ్‌సమ్ మహేంద్ర సింగ్ ధోనీ" అంటూ క్యాప్షన్ పెట్టాడు. తొలి గంటలోనే 50 వేల మందికిపైగా ఈ పోస్టును వీక్షించారు. హాలీవుడ్ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా ఉన్నాడంటూ ఫ్యాన్స్ కామెంట్లు గుప్పి స్తున్నారు. క్రికెట్ అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలిగిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడుతున్నాడు. ఇదివరకు టాప్ ఆర్డర్‌లో క్రీజులోకి వచ్చి ఎడాపెడా బాదేసిన ఈ రాంచీ డైనమైట్.. 2024 ఐపీఎల్‌లో మాత్రం లోయర్





ఆర్డర్‌లోనే బ్యాటింగ్‌కు దిగాడు. 220 స్ట్రైక్ రేటుతో 161 పరుగులు చేశాడు. 2025 ఐపీఎల్‌లో ఆడాలని ఫ్యాన్స్ అంతా కోరుకుం టున్నా.. అతడు కొనసాగిస్తాడా? బ్రేక్ చెబుతాడా అన్నదానిపై స్పష్టత లేదు.

# నమ్మడం.. నడిపించడం.. ఇదే రోహిత్ మార్క్ కెప్టెన్సీ

రోహిత్‌కు బ్యాటింగ్‌లో అందరికంటే కొంచెం ఎక్స్‌ట్రా టైం ఉంటుందంటారు.. అందుకే షాట్లు కచ్చితంగా ఉండి బంతి బౌండరీ దాటేస్తుంది. అలానే కెప్టెన్సీలో కూడా అతడికి కొంచెం దూరదృష్టి ఎక్కువ. అందరికీ అస్పష్టత ఉన్న అంశాల్లో కూడా అతడు కచ్చితమైన అభిప్రాయానికి రాగలడు. అందుకే కేవలం 12 నెలల్లోనే 3 ఐసీసీ ప్రపంచ ట్రోఫీల (టెస్టు, వన్డే, టీ20) ఫైనల్స్‌కు జట్టును తీసుకెళ్లగలిగాడు. ఇది సాధారణమైన విషయం ఏమాత్రం కాదు. టీమ్ ఎంపిక నుంచి మైదానంలో వ్యూహాల వరకు చాల భిన్నంగా అతడు వర్క్ చేస్తాడు. ఈ పొట్టి ప్రపంచకప్‌లో అతడి ముద్ర స్పష్టంగా కనిపించింది. జట్టు ఎంపికలో లోతైన వ్యూహం..

టీ20 ప్రపంచకప్ వెస్టిండీస్‌లో కదా.. బౌలింగ్ పిచ్‌లు ఉంటాయని చాలా మంది విశ్లేషకులు భావించారు. కానీ, రోహిత్ పట్టుబట్టి నలుగురు స్పిన్నర్లను(కుల్దీప్, చాహల్, అక్షర్, జడేజా) ఎంపిక చేశాడు. అదేంటీ అని అప్పట్లో చాలా మంది పెదవి విరిచారు. నాడు దీనిపై రోహిత్ స్పందిస్తూ మ్యాచ్‌లు మొదలయ్యాక ఇది అర్థమవుతుందని చెప్పి ఊరుకొన్నాడు. అక్షర్ పటేల్ అవసరమా అని ప్రశ్నించిన వారూ ఉన్నారు. నాడు హిట్‌మ్యాన్ లాజిక్ చాలా మందికి అర్థం కాలేదు. ఇప్పుడు టోర్నీ ముగింపునకు వచ్చేసరికి నాలుగు మ్యాచ్‌ల్లో కుల్దీప్ 10 వికెట్లు తీయగా అక్షర్ కూడా ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. సెమీస్‌లో ఏకంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నాడు. అటు బ్యాటింగ్‌లో కీలకమైన పరుగులు చేశాడు.

ఎదురు దాడికి నేతృత్వం..

పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ప్రత్యర్థి బౌలింగ్ దళంపై మొదటి నుంచి ఎదురుదాడి చేసి కకావికలం చేయడం చాలా కీలకం. ఇలాంటి వ్యూహంతో 1996లో జయసూర్యాను వాడి శ్రీలంక వన్డే ప్రపంచకప్ కొట్టింది. అలానే 2003లో ఆసీస్.. గిల్‌క్రిస్ట్, రికీపాంటింగ్‌లను రంగంలోకి దింపి విశ్వవిజేత అయింది. వారందరినీ మించిన హార్డ్ హిట్టర్ రోహిత్. అతడే ఇప్పుడు నాయకత్వం వహిస్తుండటంతో ఎదురుదాడి బాధ్యతలు కూడా స్వీకరించాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఏకంగా 594 పరుగులు చేశాడు. టోర్నీలో రెండో అత్యధిక రన్స్ అవే. ఆ సీజన్‌లో అలా కలిసొచ్చి బాదాడు అనుకోవడానికి అవకాశం లేకుండా.. 2024 టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు 248 పరుగులు చేశాడు. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా నిలిచాడు.

ఓపెనర్‌గా కింగ్ కోహ్లితో కలిసి బరిలోకి దిగుతున్నాడు. కింగ్ ఫామ్‌లో లేకపోయినా.. ఆ ప్రభావం జట్టుపై పడకుండా ప్రత్యర్థి బౌలర్లను కకావికలం చేశాడు. సూపర్-8 దశలో హిట్‌మ్యాన్ ధాటికి ఆసీస్ బౌలర్లు బంతి వేయడానికి భయపడ్డారనడం అతిశయోక్తి కాదు. ప్రతి మ్యాచ్‌లో రోహిత్ జట్టుకు బ్యాటింగ్ టోన్ సిద్ధం చేసి ఇస్తున్నాడు. ఈ క్రమంలో శతకాలు, అర్ధశతాకాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అసలు అతడి కెరీర్‌లోనే అర్ధ శతకాలకు అతి సమీపంలో ఔటైన సందర్భాలు కోకొల్లలన్న విషయం తెలిసిందే.

అపజయాల నుంచి నేర్చుకొని.. నవంబర్ లెక్కలు సరిచేసి..

గతంలో నవంబర్ నెలలో భారత్ ఎదుర్కొన్న రెండు భారీ పరాజయాలకు రోహిత్ ఈ సారి రివేంజ్ తీర్చుకొన్నాడు. 2022 పొట్టి ప్రపంచకప్ సెమీస్ నవంబర్ 10న జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ 10 వికెట్ల విజయం సాధించింది. ఇదే అతడి కెప్టెన్సీలో టర్నింగ్ పాయింట్‌గా నిలిచిందని సహచరుడు దినేశ్ కార్తిక్ వెల్లడించాడు.




నాటి నుంచి తానే బ్యాటింగ్‌లో టాప్‌గేర్ వేయాలని నిర్ణయించుకొన్నట్లు తెలిపాడు. ఆ నియంత్రణతో కూడిన దూకుడును ఇప్పటికీ కొనసాగిస్తున్నాడు. ఫలితంగా నిన్న సెమీస్‌లో ఇంగ్లిష్ బౌలర్లను చితక్కొట్టాడు. మ్యాచ్ అనంతరం అతడు భావోద్వేగానికి గురికావడానికి అదే కారణం కావొచ్చు.

2023 నవంబర్ 19న జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌పై ఆసీస్ విజయం సాధించింది. దీనికి తోడు ఈ పొట్టికప్ సూపర్-8 కీలక మ్యాచ్‌కు ముందు ఆ జట్టు సారథి మిచెల్ మార్ష్ మాట్లాడుతూ 'ఓడించడానికి భారత్‌కు మించిన జట్టు లేదు' అని మానసిక యుద్ధానికి తెరతీశాడు. దీనిని హిట్‌మ్యాన్ వ్యక్తిగతంగా తీసుకొన్నట్లున్నాడు. ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. వన్డే ప్రపంచకప్ ఫైనల్స్‌కు ప్రతీకారం తీర్చుకొన్నాడు. పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 'ఇక టోర్నీ నుంచి ఆసీస్ బయటకెళ్లిపోయింది' అని వ్యాఖ్యానించి కంగారూలకు చురకలేశాడు. టీమ్ఇండియాపై ప్రత్యర్థి జట్లకు మానసిక ఆధిపత్యం రానీయకుండా చూడటం.. ఉన్నదానిని పటాపంచలు చేయడం అతడి శైలిలో స్పష్టంగా కనిపిస్తోంది.

ఆటగాళ్లను వెనుకేసుకొచ్చి..

ఆటలో క్లాస్ శాశ్వతం.. ఫామ్ తాత్కాలికమని రోహిత్ నమ్మాడు. అందుకే జట్టులో ప్రతిభావంతులు ఇబ్బంది పడుతున్న సమయంలో, వారిపై వచ్చే విమర్శలకు తాను అడ్డం పడుతుంటాడు. కోహ్లి, దూబే, జడేజా విషయంలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో కూడా రాహుల్, శ్రేయస్‌ను ఇలానే కాపాడుకొచ్చాడు. ఓ పక్క 2024 పొట్టి ప్రపంచకప్ కీలక దశలో ఉంది. అర్ష్‌దీప్ చెలరేగిపోయి వికెట్లు తీస్తున్నాడు. ఆ సమయంలో పాక్ మాజీ ఇంజిమామ్ అతడిపై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు చేశాడు. కుర్రాడైన అర్ష్‌దీప్ మానసిక స్థైర్యాన్ని ఇవి దెబ్బతీస్తాయని గ్రహించాడు. తానే మీడియా ముందుకొచ్చి ఇంజిమామ్‌కు 'బుర్ర ఉపయోగించి ఆలోచించు' అని ఘాటుగా చెప్పాడు. తర్వాత మ్యాచ్‌లో అర్ష్‌దీప్‌ను కొనసాగించాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో దారుణంగా విఫలమవుతున్న హార్దిక్ పాండ్యాను అతడు తన డిప్యూటీగా తుది జట్టులోకి తీసుకొన్నాడు. మొదటి మ్యాచ్ నుంచి అవకాశాలు ఇచ్చాడు. పాండ్యా కూడా కెప్టెన్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐర్లాండ్, పాక్, అమెరికా, అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్‌పై మ్యాచ్‌ల్లో తన వంతు కీలక పాత్ర పోషించాడు.

బౌలర్ల వినియోగం..

పిచ్, మైదానం కండీషన్లను అర్థం చేసుకొని బౌలింగ్ దళాన్ని మోహరించడంలో రోహిత్‌ది ప్రత్యేకమైన శైలి. అమెరికాలో అస్థిరమైన పిచ్‌లపై ఆడే సమయంలో సిరాజ్‌కు కూడా అవకాశం కల్పించాడు.

# 'ఒకరి కోసం కప్ గెలవాలి'.. నేను ఇలాంటివి అస్సలు నమ్మను: ద్రవిడ్

టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్‌కిదే చివరి మెగా టోర్నీ. ఈనెల తర్వాత అతడు కోచింగ్ బాధ్యతలను వేరొకరికి అప్పగించనున్నాడు. దీంతో అతడికోసమైనా ఈసారి కప్ నెగ్గాలనే కామెంట్లు వస్తున్నాయి. మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. అయితే, తాను ఇలాంటివాటిని అస్సలు నమ్మనని.. ఎవరి కోసమో ఏదీ చేయకూడదని ద్రవిడ్ వ్యాఖ్యానించాడు. "ఫలానా వ్యక్తి కోసం అది చేయండి. ఇది చేయండి అని చెబుతుంటారు. అయితే, ఇలాంటివి నేను అసలు నమ్మను. ఎవరినైనా 'మీరు ఎవరెస్ట్‌ను ఎందుకు ఎక్కాలని అనుకుంటున్నావు?' అని అడిగితే.. అతడు 'అక్కడ అది ఉంది కాబట్టే నేను ఎక్కుదామనుకున్నాను' అని చెబుతారు. అదే ప్రశ్నను ఆటగాళ్లను అడిగితే ' వరల్డ్ కప్ ఇక్కడుంది. అందుకే గెలవాలని భావిస్తున్నా' అని చెప్పాలి. అంతేకానీ, ఇది కొందరి కోసమో, ఒకరికి అంకితం చేయడానికో కాదు. మా జట్టు నుంచి నాణ్యమైన క్రికెట్ రావాలని మాత్రమే కోరుకుంటా. అంతేకానీ, నా కోసం కప్ గెలవాలనే దానికి నేను విరుద్ధం. అసలు దానిగురించే మాట్లాడాలనుకోను" అని ద్రవిడ్ వెల్లడించాడు.

విరాట్ గురించి..

"అత్యుత్తమ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నించినప్పుడు కొన్నిసార్లు ఫలితాలు



సానుకూలంగా రావు. అలాంటి సమయంలో అతడు విఫలమైనట్లు భావించనక్కర్లేదు. విరాట్ కోహ్లి (%ఎఱతీఢ ఖశీష్ట్రశ్రీఱ%) విషయంలోనూ ఇలాంటి పరిస్థితే ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన సిక్స్ కొట్టాడు. అదే దూకుడు ప్రదర్శించే క్రమంలో ఔటయ్యాడు. అతడి ఆటతీరును ప్రశ్నించాల్సిన అవసరం లేదు. కోహ్లి యాటిట్యూడ్ సూపర్. తప్పకుండా మున్ముందు అతడి బ్యాట్ నుంచి పరుగులు వస్తాయి" అని కోచ్ తెలిపాడు.

# భారత్ విజయంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అక్కసు..
## పిచ్‌పై ప్రేలాపనలు..!

టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో భారత్ విజయాన్ని తక్కువ చేసి చూపించేందుకు ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు మైకెల్ వాన్ నోటికొచ్చిన వ్యాఖ్యలు చేస్తున్నాడు. దీనికి భారత సీనియర్లు, మాజీలు గట్టి కౌంటర్లు ఇచ్చారు. మ్యాచ్ ముందునుంచే ఈ ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ భారత్‌పై అక్కసు చూపడం మొదలుపెట్టాడు. 'అయ్యో.. అఫ్గానిస్థాన్ మ్యాచ్ గయానా పిచ్‌పై ఆడాల్సింది.. భారత్ కోసం దానిని తీసుకొన్నారు' అంటూ సన్నాయి నొక్కులతో ఇది ప్రారంభమైంది. రెండో సెమీస్ జరుగుతున్నంతసేపు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏదోఒకటి పోస్టు చేస్తూనే ఉన్నాడు. టీమ్ ఇండియా గెలిచాక "ఇంగ్లాండ్ దక్షిణాఫ్రికాను ఓడించి ఉంటే అప్పుడు వారే ట్రినిడాడ్‌కు వెళ్లేవారు. అక్కడ తేలిగ్గా విజయం సాధించేవారని నమ్ముతున్నాను. అందుకే ఇంగ్లిష్ జట్టు బాగా ఆడలేదని నేను అనుకోను. కానీ, ఇండియాకు మాత్రం గయానా వేదిక అద్భుతమైన ఎంపిక" అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశాడు. ఈ పోస్టు చూసిన భారత మాజీ హర్భజన్ సింగ్‌కు చిర్రెత్తుకొచ్చి తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చాడు. "నువ్వేమనుకుంటున్నావు.. గయానా భారత్‌కు మంచి వేదికనా..? రెండు జట్లు ఒకే వేదికపైన ఆడాయి. ఇంగ్లాండ్ టాస్ గెలవడం దానికి అడ్వాంటేజ్‌గా మారింది. చిల్లరగా ప్రవర్తించవద్దు. అన్ని విభాగాల్లో ఇంగ్లాండ్ మీద భారత్ పైచేయి సాధించింది. ఆ విషయాన్ని అంగీకరించి.. నీ చెత్త మొత్తం నీ దగ్గరే ఉంచుకో. లాజిక్‌గా మాట్లాడు. అంతేకానీ నాన్సెన్స్ కాదు" అని ఘాటుగా పోస్టు చేశాడు.



సరదాగా లెక్కలు చెప్పిన అశ్విన్..

నిన్న గయానాలో మ్యాచ్ చివరి సమయంలో వాన్ ఎక్స్‌లో చేసిన మరో పోస్ట్ వైరల్‌గా మారింది. "ఫైనల్స్‌కు వెళ్లేందుకు భారత్‌కు పూర్తి అర్హత ఉంది. టోర్నమెంట్‌లో ఇప్పటివరకు అదే బెస్ట్ టీమ్. ఇలాంటి పిచ్‌లపై ఇంగ్లాండ్ ఎప్పుడూ తడబడుతుంది. లోయర్, స్లోయర్ స్పిన్నింగ్ పిచ్‌లపై భారత్ ఎప్పుడూ మెరుగ్గా ఆడుతుంది" అని పేర్కొన్నాడు. వాన్ పోస్టుకు వెటరన్ స్పిన్నర్ ఆర్ అశ్విన్ స్పందిస్తూ.. గణితంలోని సమగ్ర గణనకు ఉపయోగించే మూడు కీలక సూత్రాలను ప్రస్తావించి.. వాటి ప్రకారం భారత్ గెలిచిందన్నాడు.

టీ20 ప్రపంచకప్‌లో టీమ్ఇండియా ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం సెమీఫైనల్లో స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన రోహిత్‌సేన 68 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను మట్టి కరిపించింది. వర్షం వల్ల ఆలస్యంగా మొదలై, మధ్యలోనూ ఆగి.. సాగిన మ్యాచ్‌లో మొదట భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. అనంతరం స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (3/19), అక్షర్ పటేల్ (3/23) విజృంభించడంతో ఇంగ్లాండ్ 16.4 ఓవర్లలో ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**